# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి : 02, సంచిక : 153, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 22 - ఆగష్టు - 2025

కుప్పకూలిన పాక్ ఆర్థిక వ్యవస్థ...

## పేదరికంలో 44.7 శాతం మంది



2లో

- తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్
- పేదరికంలో మగ్గుతున్న 44.7 శాతం జనాభా
- భారీగా పడిపోయిన తలసరి ఆదాయం, దేశ జీడీపీ
- రాజకీయ అస్థిరత, ద్రవ్యోల్బణమే ప్రధాన కారణాలు
- ఆందోళనకర స్థాయికి చేరిన నిరుద్యోగం, అసమానతలు

## ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత


2లో

గురువారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్న సీఆర్పీఎఫ్ బలగాలు

24 గంటలూ రక్షణ కల్పించేందుకు అదనపు బలగాల మోహరింపు

సీఎంపై దాడి ఘటనను సీరియస్ గా పరిగణించిన కేంద్రం

విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నామినేషన్..

## ప్రతిపాదిస్తూ సంతకం చేసిన సోనియా

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి


2లో

ఆయన పేరును ప్రతిపాదించిన సోనియాగాంధీ సహా 20 మంది ఎంపీలు

తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి


## కాళేశ్వరం నివేదిక..

### హై కోర్టులో వాడివేడిగా వాదనలు

కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్




హైదరాబాద్,: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో (గురువారం) విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది మిగతా.. 2లో




2లో

బీఆర్ఎస్ పార్టీలో కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలి

రాజకీయ కారణాలతో ఈ ఎన్నిక జరిగింది

కార్మికుల కోసం పోరాడుతున్న నాపై కుట్రలు చేస్తున్నారు

# ప్రపంచం చూపు హైదరాబాద్ వైపు..



హైదరాబాద్: తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. 2034 నాటికి ప్రపంచమంతా హైదరాబాద్ నగరం వైపు చూస్తుందని ధీమా వ్యక్తంచేశారు. 'నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హైటెక్‌సిటీకి పునాది వేసినప్పుడు కొందరు దానిని హేళన చేశారు. నేడు మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ కూడా కొందరికి ఇష్టం లేక విమర్శలు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫార్చ్యూన్ - 500 జాబితాలోని కంపెనీల్లో హైదరాబాద్‌లోనే 85 ఉన్నాయి. ఐటీ కంపెనీల ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తోంది. హైదరాబాద్ పాత బస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదు. అదే ఒరిజినల్ సిటీ'అని పేర్కొన్నారు.

- ★తెలంగాణ సమగ్ర అభివృద్ధికి 2047 ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం
- ★రోల్ మోడల్‌గా భూభారతి
- ★మూసీలో గోదావరిని పారిస్తాం



2లో

## రూ.400 కోట్ల ప్రభుత్వ భూమి స్వాధీనం

మాదాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్..

- మాదాపూర్‌లోని జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో భారీ కూల్చివేతలు
- రూ.400 కోట్ల విలువైన 16,000 చదరపు గజాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- కబ్జాకు గురైన రెండు పార్కులు, రోడ్లకు విముక్తి



## కాళేశ్వరం కుంభకోణంలో కేసీఆరే ప్రధాన సూత్రధారి కొండా సురేఖ

- ఏ పార్టీలో అయినా వర్గపోరు సహజమేనన్న కొండా సురేఖ
- మోదీ వివక్ష వల్లే రాష్ట్రానికి యూరియా కరవు అని ఆరోపణ
- వరంగల్‌ను వరద రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ

## సీఆర్డీఏ పరిధిలో అభివృద్ధికి రూ.904 కోట్ల మంజూరు

ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు.. 33 అజెండా అంశాలకు ఆమోదం..




- రాజధాని ప్రాంతంలో కొన్ని సంస్థలకు భూ కేటాయింపులు
- జిల్లాల పునర్విభజన, పలు జిల్లాల పేర్ల మార్పు
- కొత్త జిల్లాల ఏర్పాటుకు సంబంధించిన చర్చ
- పెరోల్ అంశం, ఎమ్మెల్యేలు-మంత్రుల ప్రవర్తనపై సమీక్ష
- ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు
- జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన అంశాలు
- మంత్రులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన విషయాలపై స్పష్టమైన మార్గదర్శకాలు

అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలపగా.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేసింది.. అధికారిక భాష కమిషన్ పేరు మార్పునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష సంఘం.'గా మార్పునకు ఆమోదముద్ర పడింది.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు మిగతా.. 2లో

## ఉద్ధృతంగా ప్రవహిస్తున్న కృష్ణా, గోదావరి సముద్రంలోకి 15 లక్షల క్యూసెక్కుల నీరు

ప్రకాశం బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5,05,976 క్యూసెక్కులు


2లో

ధవళేశ్వరం ప్రాజెక్టు నుంచి 9,84,339 క్యూసెక్కుల వరద సముద్రంలోకి

ధవళేశ్వరం వద్ద కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

## అరెస్టయిన 31వ రోజు పదవి కోల్పోయే చట్టం తీసుకురాబోతోంది

అటవీశాఖ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి...

## పవన్ కల్యాణ్ ఆగ్రహం

శ్రీశైలం అడవిలో ఫారెస్ట్ అధికారులపై దాడి ఘటన

ఘటనపై తీవ్రంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశం

విధి నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

అమరావతి: ప్రభుత్వ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులకు ఆటంకం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధి నిర్వహణలో మిగతా.. 2లో






2లో

## ఎమ్మెల్యేల తీరుతో ప్రభుత్వానికి చెడ్డ పేరు..

చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవటం కరెక్ట్ కాదు..

పెరోల్ లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి

ఆ ఏడుగురు ఎమ్మెల్యేలపై లోకేశ్ సీరియస్.. పార్టీ, ప్రభుత్వానికి నష్టం


2లో

## మేడారం మహా జాతరకు భారీగా నిధులు..

### రూ. 150 కోట్లు మంజూరు చేసిన సర్కార్

జాతరకు 5 నెలల ముందే నిధుల విడుదల

2024 జాతర కంటే రూ. 45 కోట్లు అధికం

వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర

## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు....

**శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డా.సామల శశిధర్ రెడ్డి ఎంపిక**




రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్): గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్, నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, స్కిల్ ఇండియా, నేషనల్ బుక్ ఆఫ్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23న నియో కన్వెన్షన్ హైదరాబాద్ నందు నిర్వహిస్తున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల్లో భాగంగా వరంగల్ జిల్లా ఎస్సార్ నగర్ ప్రాంతంలోని మణికంఠ కాలనీలో గల శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైనట్లు ఈ.యూ మీడియా మరియు ఎడ్యుటెక్ ఎక్స్పో హైదరాబాద్ వారు పత్రికా ప్రకటనలో తెలియజేశారు. గత 23 సంవత్సరాలుగా శశిధర్ రెడ్డి ఒక ఉపాధ్యాయునిగా, సామాజికవేత్తగా, కవి- రచయితగా, మాతృభాషా సంఘం పరిరక్షణ సమితి అధ్యక్షునిగా మరియు పర్యావరణ సంరక్షకునిగా , ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించి 2009 భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీచేసి 2021 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పోటీ చేసి ఎంతోమంది యువతకు ఆదర్శంగా నిలిచారు. అలాగే గతంలో 4సార్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ,4 సార్లు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను స్వీకరించి, గౌరవ డాక్టరేట్ సైతం అందుకున్నారు. ఈ సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా శశిధర్ రెడ్డి గారికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవంలో భాగంగా నాకు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు నన్ను ఎంపిక చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నట్లు శశిధర్ రెడ్డి తెలియజేశారు. ఈ అవార్డు రావడం పట్ల నాకు మరింత బాధ్యత పెరిగిందని ఎప్పటికప్పుడు విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతానని శశిధర్ రెడ్డి తెలిపారు.

## మత సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి.. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో**



రానున్న వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో,మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవాలని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏసిపి రవికుమార్ మాట్లాడుతూ, పండుగలు మన సంస్కృతికి, ఐక్యతకు ప్రతీకలని, వాటిని సహోదర భావంతో జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ శాఖ పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తుందని తెలిపారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. గణేష్ నవరాత్రులలో డీజే సిస్టమ్‌లకు ఎలాంటి అనుమతి లేదని ఆయన పునరుద్ఘాటించారు. సోషల్ మీడియా ద్వారా వ్యాపించే అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే అభ్యంతరకర పోస్టుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాంటివి దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. అనంతరం మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, విగ్రహాల నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ మత పెద్దలు మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, శాంతియుత వాతావరణాన్ని కాపాడటానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశం లో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, అదనపు ఎస్ఐ శ్రీనివాస్, ఇతర పోలీస్ సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.



## అడా ప్రాజెక్టు నీటి ప్రవాహంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**"భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దోత్రే వెంకటేష్ కి వినతి**



కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) వాంకిడి మండలం జైత్ పూర్ బోర్ద గ్రామంలో సుమారుగా 10 మంది రైతులకు 30 ఎకరాల పంట నష్టం అడా ప్రాజెక్టు నీటి ప్రవా హం తో జరిగింది, నాలుగు రోజులు కూర్చున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టు 7 గేట్లు ఎత్తడంతో వాగు ద్వారా పత్తి చేనులోకి నీరు చేయడంతో పంట మొత్తం నీట మునగడం తో రైతులకి నష్టం జరిగింది, అయిందా ఆ పంట నష్టానికి సుమారుగా ఎకరాకి 50వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కమిటీగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది, వారు సానుకూడా స్పందించి వ్యవసాయ అధికారులు పంపించి నీట మునిగిన పంటచేల్లను పరిశీలించి నష్టపోయిన వారికి పరిహారం అందించేలా ప్రభుత్వానికి తెలియజేసి చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, గెడం టీకానంద్, పాల్గొన్

## శ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా (శుభోదయం న్యూస్) జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే తో కలిసి,ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ఆగస్టు 30న జరగనున్న శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహోత్సవ పోస్టర్‌ని ఆవిష్కరించారు.ఈ జయంతి మహోత్సవం పట్నాపూర్ గ్రామం, జైనూర్ మండలం లోని శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీబాబా సిద్ధమహా యోగ పీఠ ధర్మ సేవ సమితి ప్రాంగణంలో ఘనంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో పులజీ బాబా సంస్థాన అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్ దాదా, ఆంధ్ ఆదివాసి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కూడే కైలాష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు నారాయణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ముకాడే విష్ణు, అనారపల్లి మాజీ సర్పంచ్, పాట్నాపూర్ పటేల్, గిరే సుదం, శ్రీధర్, వినోద్ ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన నిలబడేది కాంగ్రెస్ ప్రభుత్వమే



కొనిజర్ల,ఆగస్టు 21, రిపోర్టర్-నవీన్ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలో పెద్దగోపతి గ్రామపంచాయతీ అనంతరం గ్రామానికి చెందిన కొమ్మిని పద్మ కు సీఎం గారి సహాయ నిధి సుమారుగా 60000, వేలు చెక్కును ఖమ్మం జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్ గారు మరియు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరి రంజిత్ సీఎం గారి సహాయ నిధి చెక్కును అనంతరం గ్రామానికి చెందిన పద్మ గారికి అందజేయడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని అన్నారు అర్హులకు ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో కేవలం కాంగ్రెస్ పార్టీకి సాధ్యమవుతుందని ప్రజల కోసం పనిచేసే పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వారు గుర్తు చేశారు కార్యక్రమంలో లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం సహాయ నిధి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల చేయూత



కొనిజర్ల,ఆగస్టు21, రిపోర్టర్ నవీన్(శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని పెద్దగోపతి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1994 పదో తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు చెందిన తమకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన స్థానాలలో ఉంచిన పాఠశాలకు ఎంతో కొంత ఆర్థికంగా చేయూత అందించాలని సంకల్పంతో పెద్దగోపతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్కు మరియు పిటి రంజాన్,పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో 20వేల రూపాయలు విలువగల బ్యాటరీ,ఇన్వర్టర్ ని పాఠశాలకు బహుమతిగా అందించారు పాఠశాలలో ఎలాంటి సమస్యలను ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వీలైనంతవరకు పరిష్కరిస్తామని పూర్వ విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులకు తెలియజేశారు అనంతరం పాఠశాల కే కాదు స్నేహబంధం లో కూడా మేము ఇప్పుడు ముందుంటామని అందుకు నిదర్శనమే నా పూర్వ విద్యార్థుల్లో ఒకరు పంగి ప్రమీల అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని పూర్వ విద్యార్థులందరూ కలిసి 25 వేల రూపాయలు ఆమెకు ఆర్థికంగా హాస్పిటల్లో ఆపరేషన్ ఖర్చుల నిమిత్తము అందజేయడం జరిగింది తోటి పూర్వ విద్యార్థిని పంగి ప్రమీల గారు త్వరగా కోలుకోవాలని అన్నారు.దఈ కార్యక్రమంలో బండి సులోచన, బూర ప్రసాదరావు, గుగ్గిళ్ళ రామరావు, తప్పిట రమేష్, షేక్ ఖాసిం,గండమాల రవి, కటెపల్లి లక్ష్మయ్య, తడికమల్ల తిరుపతిరావు, ఇజ్జగాని శ్రీను,కానూరి రాంబాబు, అరికొట్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మేరిగ ను పరామర్శించిన నేదురుమల్లి



వెంకటగిరి నియోజకవర్గం ఇన్చార్జ్ విసీ సుబ్బరాయుడు శుభోదయం న్యూస్ రాపూరు: ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే.గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ను ఆయన నివాసంలో వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి ,మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర్ రావు,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి,వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్ రెడ్డి తో కలసి నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మేరిగ నివాసానికి చేరుకొని ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ కార్యక్రమంలో వెంకటగిరి, గూడూరు నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కంటోన్మెంట్లో 10 శాతం మార్టిగెజ్ విధానం రద్దు చేయాలి

**రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్**




తెలంగాణా స్టేట్ బ్యూరో, దొమ్మటి (శివకుమార్ శుభోదయం న్యూస్),ఆగస్టు 21: సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో నూతనంగా ప్రవేశపెట్టిన మార్టి గేజ్ విధానం సరికాదని, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నే క్రిశాంక్ అన్నారు. పికెట్ లోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రిశాంక్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ ప్రాంతంలో 100 గజాల ఇల్లు నిర్మాణం చేసుకోవాలంటే ప్రజలు భయపడిపోయే పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డులో 10% మార్టిగేజ్ విధానం అమలు చేయడం వలన పేద ప్రజలు ఇల్లు కట్టుకోవాలంటే ఇబ్బందులు తలెత్తుతాయని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చుట్టూ, కంటోన్మెంట్ బోర్డు చుట్టూ తిరగడం వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో తాము కోర్టును ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు.

## కాపులకనపర్తి సొసైటీలో గోల్మాల్. సూత్రధారి ఎవరు?

**- ఎవరు మాయం చేశారనేటువంటిది ప్రశ్నార్థకం.**

**- అంతుచిక్కని మందు బస్తాల మాయం.**

**శుభోదయం న్యూస్ –సంగెం.**



మండలంలోని కాపులకనపర్తి రైతు సేవ సహకార సంఘంలో పెద్ద మొత్తంలో మందు బస్తాలు మాయం అయినట్లు విశ్వసనీయ సమాచారం. అందుకు కారకులు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారింది. సొసైటీలో పనిచేసే సిబ్బంది ఎవరికి వారు మేము నీతిమంతులం నిజాయితీ తో పని చేస్తాం అని చెప్పుకున్న సందర్భంలో జరిగిన స్కామ్ కి ఎవరు కారకులు? ఒకటి కాదు రెండు కాదు 432 మందు బస్తాల లెక్క తప్పినట్లు తెలుస్తుంది. అందులో పొటాషియం ఎన్ని, యూరియా ఎన్ని, 20 20 ఎన్ని బస్తాల సంఖ్య తేలితేనే ఆ స్కామ్ లో జరిగిన విలువ తెలుస్తుంది. సుమారుగా 5, 6 లక్షలు గా చెప్పుకుంటున్నారు కానీ లోతుగా పరిశీలించి పరిశోధన చేస్తే అంతకుమించి స్కామ్ జరిగిందనేటువంటిది రైతులు ఆరోపిస్తున్నారు. కష్ట కాలంలో రైతులకు యూరియా బస్తాలు అందించకుండా సిబ్బంది చేతివాటం ప్రదర్శించారని అపోహలు తలెత్తుతున్నాయి. మంగళవారం నుండి సొసైటీలో పనిచేసిన సిబ్బంది ఒకరు జాడ లేకుండా పోయారు. అందువల్ల ఒక్కొక్కటిగా సొసైటీ లో జరిగిన అక్రమాలు బయటికి వస్తున్నాయి. ఇది ఏ కోణంలో చూసినా సొసైటీలో పనిచేసే సిబ్బంది చైర్మన్, డైరెక్టర్లు, సీఈఓ బాధ్యత వహించే సంఘటనగా రైతులు చెప్తున్నారు. ఇది ఒక్కటే కాదు గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగాయని సొసైటీలో సభ్యత్వం కలిగిన రైతులు ఆరోపిస్తున్నారు. గురువారం బస్తాలు మాయం అయిన సంఘటన గురించి, డబ్బులు తక్కువ వచ్చాయని విషయం మీద పోలీస్ స్టేషన్లో చైర్మన్, వైస్ చైర్మన్, సీఈవో కలిసి ఫిర్యాదు చేసిన సంఘటన కొసమెరుపు.

## ఈనెల 22, 23 తేదీలలో తూర్పు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**గోదావరిఖని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో**



గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ఈనెల 22 , 23 ,25 వ తేదీలలో రామగుండం తూర్పు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు స్థానిక జీఎం ఆఫీస్ మైదానం లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జి. మల్లేశం తెలిపారు. 22న బాలికల అండర్ 14 అండర్ 17 విభాగంలో కబడ్డీ కోకో మరియు అథ్లెటిక్స్ క్రీడ పోటీలు అలాగే 23న బాలురలు కబడ్డీ కోకో మరియు అథ్లెటిక్స్ క్రీడా పోటీలు 25న బాలబాలురకు వాలీబాల్ గేమ్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోదావరిఖని మైదానంలో నిర్వహించ బడతాయన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు తో ఎస్.జి.ఎఫ్ ధ్రువీకరణ పత్రము విధిగా తీసుకురావాలనీ తెలిపారు. ఈ ఆటల పోటీలు నిర్వహించుటకు ఫిజికల్ డైరెక్టర్లు లు పోటీ పడుతున్నారు.అదనపు సమాచారం కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల గోదావరిఖని ఫిజికల్ డైరెక్టర్ రమాదేవి మొబైల్ నెంబర్ 9491480393 గారిని సంప్రదించాలని మండల విద్యాధికారి జి మల్లేశం తెలిపారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం



రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ఉస్మానియా యూనివర్సిటీ 84వ కాన్వకేషన్ డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ మరియు ఇస్రో చైర్మన్ నారాయణన్ మరియు వీసీ ప్రొఫెసర్ కుమార్ వారి చేతులమీదుగా లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్న గోదావరిఖని పట్టణానికి చెందిన సిలివేరి గణేష్ కి ఆలయ ఫౌండేషన్ అడిషనల్ సిఈఓ మిట్టపల్లి రాజేంద్ర కుమార్, రామంచ తిరుపతి, కొలుగూరి వెంకటేష్ సన్మానం చేయడం జరిగినది.

## సమస్యలపై ఎమ్మార్వో మెమోరండం అందజేసిన బిజెపి నాయకులు



పాపన్నపేట ఆగస్టు 21 (శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు పాపన్నపేట మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రధాన సమస్యలను విన్నవిస్తూ తక్షణం వాటి పరిష్కారాల కొరకై ఎమ్మార్వో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి పాపన్నపేట స్థానిక ఎమ్మార్వో గారికి మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి గారి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. వినతి పత్రంలో పొందుపరిచిన అంశాలు రామతీర్థం బ్రిడ్జి రోడ్డు నిర్మాణం, ఏడుపాయలలో సైడ్ గ్రిల్స్ నిర్మాణం మరియు పారిశుద్ధ్యం, మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ, కొత్తపల్లి వాగు బ్రిడ్జి కి ఇరువైపులా తారు రోడ్డు నిర్మాణం, చిత్రియాల నుండి నామాపూర్ మీదుగా పాపన్నపేట వరకు తారు రోడ్డు నిర్మాణం, వర్షాకాలం సందర్భంగా గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బావులను పూడ్చడం, ఎరువుల కేంద్రాలలో రైతులకు యూరియా కొరత లేకుండా సరఫరా కోసం చర్యలు తీసుకోవడం, మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాలలో వీధిదీపాల పునరుద్ధరణ, మరమ్మత్తులు, గ్రామాలలో విరివిగా పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం, శానిటేషన్ అకాల వర్షాల కారణంగా మండలంలో మంజీర పరివాహ ప్రాంతంలో ముంపుకు గురైన పంట పొలాలకు తక్షణ నిధులు విడుదల చేయడం, లాంటి సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ జిల్లా నాయకులు బి కొండ రాములు మండల ప్రధాన కార్యదర్శులు గొల్ల నాగభూషణం లక్ష్మణరావు ఉపాధ్యక్షులు కోలల మల్లేశం బొక్కల భాగయ్య ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు వడ్లబాగేష్ గిరిజన మోర్చా అధ్యక్షులు ప్రకాష్ నాయక్ బిజెపి సీనియర్ నాయకులు నారాయణ శంకరయ్య సుధాకర్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



పాపన్నపేట ఆగస్టు 21 (శుభోదయం న్యూస్): పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన అంకంపల్లి మల్లయ్య నిన్నటి రోజున మరణించినందున ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారాతెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కంతారెడ్డి తిరుపతి రెడ్డి ఆ కుటుంబానికి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల ద్వారా 5000/- రూపాయల ఆర్థిక సాయం అందించినారు మరియు .కుర్తివాడ బిఆర్ఎస్ నాయకులు పార్టీ తరపున10000 పదివేల రూపాయలు అందజేయడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విలేజ్ ప్రెసిడెంట్ వెంకటేశం మాజీ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ పోతా గౌడ్ వైస్ ప్రెసిడెంట్ సామెల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిష్టా గౌడ్ సొసైటీ డైరెక్టర్ సాతేల్లి నారాయణ మాజీ ఏడుపాయల డైరెక్టర్ మోహన్ రావు సీనియర్ నాయకులు సిద్ధిరాం రెడ్డి, బాలిరెడ్డి సార్,వడ్ల బ్రమ్మం వార్డు మెంబర్లు వడ్ల శోభ,కంది గీత, పుట్టి శ్రీనివాస్, మంగళి సాయిలు,వడ్ల ,పుట్టి మల్లేశంపుట్టి, సాతెల్లి శివకుమార్,కాదూరి భిక్షపతి, కొత్తూరి మల్లేశం పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**బీజేపీ మాజీ మండల అధ్యక్షులు పల్నాటి సతీష్**



శుభోదయం న్యూస్, మంగపేట మండల రిపోర్టార్ - తులసి: మండలంలో రెండు వారల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వరి పొలాల్లో ఇసుక మేట వలన నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పల్నాటి సతీష్ అన్నారు మండలంలో ఉన్నటువంటి 25 గ్రామ పంచాయతీలలో సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ జ్వరాలు రాకుండా ఉండడానికి ప్రతి గ్రామ పంచాయతీలలో నీరు నిలవకుండా డ్రైనేజీలను శుభ్రం చేయాలి అదేవిధంగా దోమల వలన ప్రజలకు రోగాలు రాకుండా ప్రతి రోజు వాడ వాడల బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల మందు పిచికారి చేయాలి వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలి మంచి నీటి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని వాటర్ పైపులు లికేజీలు పూడ్చాలి అకాల వర్షంతో వరి పొలంలో ఇసుక మేట వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలి వర్షానికి రోడ్లు కొట్టుకు పోయిన చోట మొరంతో నింపాలి ఉచిత విద్యుత్ తో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు రైతులకు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సక్రమంగా ఉండేటట్లు అందరికి అందించాలి ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ కార్యదర్శి నిత్యం ప్రజల సేవలో నిమగ్నమై ఉండాలని మండల ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ ల పై నిఘా పెంచాలాని అందరూ ప్రభుత్వ నిబంధన మేరకు విధులు నిర్వహించాలని మండల బీజేపీ పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని పల్నాటి సతీష్ తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి జ్వాలా ట్రస్ట్ ఆర్థిక సహాయం



శుభోదయం న్యూస్, మంగపేట, మండల రిపోర్టార్ - తులసి: నర్సింహసాగర్ గ్రామానికి చెందిన గుండ్ల లక్ష్మీ అనారోగ్యంతో మృతి చెందాగా ఖననం ఖర్చులు కూడ పెట్టుకోలేని పరిస్థితి లేదూ కటిక నిరుపేద కుటుంబం వీరిది ఊరి వారి సహాయంతో విషయం తెలుసుకున్న జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ వారు దాతల సహకారంతో పదిహేను వేల రూపాయలు దశ దిన కర్మలకు గురువారం వారి కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ ఇలాంటి వారికి అండగా ఉండాలని ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ దాతల సహాకారం మరువలేనిదని కొనియాడారు ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సలహాదారులు కోలగట్ల నరేష్ రెడ్డి హరిక్రిష్ణ కోడెం శ్రీకాంత్ గూడూరు వెంకన్న గుమ్మడి సారయ్య కార్యవర్గ సభ్యులు తాటి చంటి వట్టం శ్రీను పాల్గొన్నారు.

## హేమచలం నూతన ఈఓ గా మహేష్



శుభోదయం న్యూస్ మంగపేట మండల రిపోర్టార్- తులసి: తెలంగాణ లో రెండవ యాదగిరిగుట్ట గా పిలువబడే ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరులో హేమచల గుట్టల్లో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి ద్వైత అమ్మవార్ల ఆలయానికి నూతన కార్యనిర్వాహనాధికారిగా రేవెల్లి మహేష్ గురువారం ప్రస్తుతం ఈఓ గా ఉన్నా శ్రవణం సత్యనారాయణ నుండి బాధ్యతలు స్వీకరించగ నూతన ఈఓగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ కు ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ శర్మ అర్చకులు ఈశ్వర్ చంద్ శర్మ పవన కుమారచార్యులు న్యాతని సీతయ్య ఆలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలు ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని

### బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకి రావు



శుభోదయం న్యూస్, మంగపేట మండల రిపోర్టార్ - తులసి : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మంగపేట మండలంలోని 25 గ్రామపంచాయతీలలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రతి గ్రామంలోని వీధి వీధినా వర్షపునీరు నిల్వ ఉండకుండా చూడటం నీరు నిల్వ ఉన్న కాడ ఆ నీటిని డ్రైనేజీలు వెంటనే మార్గాలు చూపించడం మరియు బ్లీచింగ్ కి వెళ్ళటం దోమల మందు పిచికారి చేయడం వెనివెంటనే పూడికలు తీయించాలి వీధిలైట్లు వెలిగేలా చూడాలి ఇట్టి కార్యక్రమాలను గ్రామపంచాయతీ అధికారులు వెంటనే యుద్ధ ప్రతి పదికన క్షేత్రస్థాయిలో స్పందించి చేపట్టాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

## బిజెపి ప్రభుత్వం ప్రజలను తప్పు దోవ పట్టిస్తుంది

### కాంగ్రెస్ పార్టీ మం డల వర్కింగ్ ప్రెసిడెం ట్ చెట్టిపెల్లి వెంకటే శ్వర్లు



శుభోదయం న్యూస్ మంగపేట మండల రిపోర్టార్ - తులసి: కేంద్రలో బీజేపీ ప్రభు త్వ ఉండి యావత్ భారత దేశ ప్రజలను మోసం చేస్తుంది భా రత రాజ్యాంగ నిర్మా త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజలకు ఇచ్చినటు వంటి ఆయుధం ఓటు హక్కు ఆ ఓటు హక్కును బిజెపి ప్రభుత్వం చోరీ చేసి మూడోసారి అధి కారంలోకి రావడం జరిగిందని దేశంలో కాంగ్రెస్ పార్టీకి అను కూల పవనాలు ప్రజ ల నుండి మద్దతు ల భిస్తుందని కాంగ్రెస్కు అన్ని సర్వేలు అను కూలంగా వచ్చినప్ప టికీ ఓటును బీజేపీ చోరీ చేయటం దు ర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు.బీజేపీ నిరంకుశత్వంతోనిర్బంధ ధోరణితో అస త్య ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెదు తూ వారి అమూల్య మైన ఓటును చోరీ చేసి అడ్డదారిలో గెలిచిందని అదేవిధం గా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తి డి తెచ్చి తెలంగాణ వాటా తెలంగాణకు రావాలి అని రైతు పక్షపాతం వహిస్తూ యూరియా రాబట్టే ప్రయత్నం చేయడం జరిగిందని దానికి గాను ఈరోజు కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూ రియాని పంపుతామ ని చెప్పడం జరిగిం దని దీనిపైన కూడా రాష్ట్రంలో ఉన్నటు వంటి బిజెపి నాయ కులు టిఆర్ఎస్ నా యకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ యూరియాని ఇ వ్వాల్సిన కేంద్ర ప్రభు త్వాన్ని నిందిచా ల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటు వంటి అభివృద్ధిని జీర్ణించుకోలేని బిఆ ర్ఎస్ బిజెపి నాయ కులు తప్పుడు కూ తలు కూసే కేటీఆర్ రామచంద్రరావు ఖబ ర్దార్ మరొకసారి ఇ లాంటి తప్పుడు కూ తలు కూస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా మేము తరిమికొట్టే రోజులు వచ్చాయ వర్కింగ్ ప్రసిడెంట్ చెట్టుపల్లి వెంకటే శ్వర్లు అన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ గొప్ప వరం

శుభోదయం న్యూస్, మంగపేట మండల రిపోర్టార్,- తులసి : రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు దారిద్ర రేఖకు దిగు వన గల కుటుంబాల కు సంజీవని లాంటి దని ఏటూరునాగారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమిత్ర కొండా రమేష్ అ న్నారు.ఈ సందర్భం గా ఆయన సోమ వారం మండలంలోని చల్వాయి గ్రామంలో ని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద గుండె ఆపరేషన్ చేయించు కున్న వ్యక్తిని కలి శారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ వరం గల్ అధికారులు జిల్లా కోఆర్డినేటర్ నిఖిల్ స్వరూప్ జిల్లా మేనేజర్ పమ్మి విక్ర మ్ ఆదేశాల మేరకు టీం లీడర్ సుమన్ సూచనలు మేరకు కలిశారు.అనంతరం ఆరోగ్యమిత్ర మా ట్లాడుతూ చల్వాయి గ్రామానికి చెందిన తిప్పని మల్లమ్మ (55) గత కొన్ని సంవత్సరాలుగా గుండె సంబంధిత వ్యాధులతో బాధప డుతూ గత నెలలో తనకు గల రేషన్ కార్డు ఆధార్ కార్డు ను తీసుకొని వరం గల్ పట్టణంలో కెఎం సి (ఎంజీఎం) లో గల హాస్పిటల్ కి వెళ్ళగా హాస్పటల్ వైద్యులు పరీక్షించి ఆయనకు గల గుండె సంబంధి త వ్యాధి రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కిం ద కవర్ అవుతుం దని తెలిపి మల్లమ్మ కు ఉచితంగా లక్షలు విలువ చేసే గుండె ఆపరేషన్ బైపాస్ సర్జరీ చేశారని తెలిపారు.చికిత్స కోసం ఆసుపత్రిలో చేరడం శస్త్ర చికిత్స లు చికిత్సలను ఆరో గ్య శ్రీ పథకం కింద తెలంగాణ ప్రభుత్వం ఉచితంగానే అంది స్తుందని దీంతో అనే క మందికి పునర్జన్మ లభిస్తుందని వారు తెలిపారు.

## ఎస్సైలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు మరియు జిల్లా నాయకులు మోడం ఉమేష్ గౌడ్....




రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్,( శుభోదయం న్యూస్) రేగొండ పోలీస్ స్టేషన్ కు ఎస్సైలుగా కే రాజేష్, సెకండ్ ఎస్ఐ తిలక్ నాథ్ రెడ్డి ఇటీవల నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ శ్రేణులు ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా క లిసి అభినందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ రాజేష్, తిలక్ నాథ్ లకు బోకే లను అందజేసి శాలువాతో సన్మానించారు. ఎస్ఐలను కలిసిన వారిలో జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గూటోజు కిష్టయ్య, రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి, టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, మేకల బిక్షపతి, ఆలయ కమిటీ సభ్యులు కోలపాక సాంబయ్య, గండి తిరుపతి గౌడ్ తదితరులు ఉన్నారు.

# యూరియా కోసం పరిగెడుతున్న రైతులను పట్టించుకోని ప్రభుత్వం

### రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు రాగి రాములు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 21:- రాష్ట్ర మొత్తంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వాన్ని స్థాపింపచేస్తామని బిజెపి కౌన్సిల్ సభ్యులు రాగి రాములు అన్నారు.రామాయంపేట మండలం పరిధిలో వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద గత ఐదారు రోజులుగా రైతులకు యూరియా అంధక ఇబ్బంది పడుతున్న సందర్భంగా రామాయంపేట మండల పట్టణ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో గంటసేపు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస జ్ఞానం లేని ప్రభుత్వం ఎంత అవసరమైన యూరియాను తయారుచేసి అందించకపోవడం సిగ్గుచేటన్నారు.ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న వైఖరి అహంకార పూరితమైందన్నారు.యూరియా కోసం గత ఆరు రోజులు గా మండలంలోని రైతులు వ్యవసాయ కార్యాలయం ముందు పడిగాపూలు పడుతున్న ఏ మాత్రం వారికి సహకార సంఘం యూరియా అందించకపోవడం శోచనీయమన్నారు.వృద్ధ రైతులు మహిళా రైతులు ఎందరో యూరియా కోసం ఇక్కడ కష్టాలు పడుతున్నారని అన్నారు.దుకాణాల వద్ద అక్క చెల్లెలు రైతులు తిండి లేక పట్టించుకోరేమని దుయ్యబట్టారు.వ్యవసాయదారులను రోడ్డుమీదికి తేవడం దీనికి తగిన శాస్తి జరుగుతుందన్నారు.ఈ ధర్నా కార్యక్రమంలో పడిగాపులు పడుతున్న ధర్మారం గ్రామానికి చెందిన రైతు నరసింహులు చేస్తున్న అన్యాయమని వాపోయాడు.పిడికెడు యూరియా ప్రభుత్వం ద్వారా అందించలేదని దుయ్యబట్టారు.ఇక్కడ దుకాణదారులకు అధికారులకు ప్రభుత్వానికి ఏంసోపతి రైతులను ఇబ్బంది పెడుతున్నారని దుయ్యబట్టాడు.మహిళ రైతులను వృద్ధ రైతులను ప్రభుత్వము అధికారులు తీవ్ర ఇబ్బందులు గు రి చే స్తు న్నా ర ని వా పో యా డ ు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ ఉపాధ్యక్షుడు వడ్ల శ్యామ్ లక్ష్మణ్ కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య మండల అధ్యక్షుడు శివలాల్ నాయక్ బిజె వైఎం అధ్యక్షుడు శేఖర్ బూత్ అధ్యక్షురాలు మైలారం శ్యామల నరేష్ నాయక్ రావుల బాలరాజ్ ఎస్ రెడ్డి కాసుల స్వామి భానుబాబు రజినీకాంత్ చందు సిద్ధరాములు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సెకండ్ ఎస్ఐ తిలక్ నాథ్ రెడ్డి..



రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్ (శుభోదయం న్యూస్) రేగొండ మండలం భూపాలపల్లి, పరకాల ప్రధాన రహదారి పైన వ్యవసాయ మార్కెట్ చెక్పోస్ట్ దగ్గర సెకండ్ ఎస్ఐ తిలక్ నాథ్ రెడ్డి వాహనాలు తనకి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పనిసరిగా హెల్మెంట్ కారు నడిపేవారు సీడ్ బెల్ట్ ధరించాలన్నారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన చోదకులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ వాహనానికి సంబంధించిన పత్రాలు వారి వెంట ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేనివారికి అపరాధ రుసుము విధించారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు వాహనదారులకు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చునని వాహనాదారులకు తెలిపారు. ఎస్ఐ తో పాటు కానిస్టేబుల్ నరేష్, రాము, రామకృష్ణ , మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నేడు గడిపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి బిల్లింగ్ శంకుస్థాపన..



రేగొండ మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) రేగొండ మండల కేంద్రంలోని గడిపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి బిల్డింగ్ శంకుస్థాపనకు ఉదయం 9:30 గంటలకు మన ప్రియతమ నాయకులు భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత భూపాలపల్లి శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు విచ్చేస్తున్నారు కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మండల నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య కోరారు వారి వెంట టౌన్ అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి ఉన్నారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## మొరం మాఫియా కు కేరాఫ్ అడ్రస్ తురకల మద్దికుంట

### అక్రమ మొరం తరలింపు రెండు జెసిబిలు సీజ్



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -21: పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలోని. ఏనా బోర్ల గుట్ట నుండి అక్రమంగా మొరం తరలిస్తున్నారన్న పక్క సమాచారం అందుకున్న మైనింగ్ అధికారులు. సంఘటన స్థలాన్ని చేరుకోగానే మొరం తరలించే వ్యక్తులు జెసిబిలను వదిలేసి పరారయ్యారు. తర్వాత ఎవరి ఆ జెసిబి లు అని అధికారులు ఆరా తీశాక గత్యంతరం లేక అక్కడకు వచ్చిన ఓనర్లు జెసిబి లో డీజిల్ లేదు అంటూ అధికారులకు జెసిబి ఓనర్లు రెండు గంటలసేపు చుక్కలు చూపించారు. నానా తంటాలు పడి అధికారులు చివరికి రెండు జెసిబిలను సీజ్ చేసి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. మొరం మాఫియా కు అడ్డుకట్ట వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి ఆర్ఐ వెంకటగిరి పాల్గొన్నారు.

## ధర్మారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝు.




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -21: పోలీసులు ప్రజల భద్రత, రక్షణ, బాధితులకు న్యాయం చేయడానికి 24ల7 ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ అధికారులు పనిచేయాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలనీ పోలీస్ అధికారులు రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ధర్మారం పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలికారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధి భౌగోళిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల వివరాలు, వారి పై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత పరిస్థితులు, వారి కదలికల గురించి, అనుమానితులు, కేడీ, డిసిల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేయాలని ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రదేశాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి పోలీసు అధికారులు రెవెన్యూ రవాణా,నేషనల్ హైవే అథారిటీ, గ్రామ పంచాయతీ, రోడ్డు భవన్ ల శాఖ వారి సమన్వయంతో ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ధర్మారం పోలీస్ స్టేషన్ అధికారులు మరియు సిబ్బంది యొక్క పనితీరుని సిపి అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ , పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

## సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) ఆగస్టు -21: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గాజులరామారం లో జరుగుతున్న. సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభల సందర్భంగా. పెద్దపల్లి జిల్లా పార్టీ ప్రజా సంఘాల నిర్మాణం. తదితర అంశాలకు సంబందించిన పెద్దపల్లి జిల్లా నివేదికను ప్రవేశపెడుతున్న. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం.

## విద్యార్థి ప్రవేశ కార్యక్రమం (సిప్)లో భాగంగా....

### సీబీఐటీ మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల గోల్కొండ కోట సందర్శన



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): గండిపేట్లోని చైతన్య భారతీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), మొదటి సంవత్సరం బి.ఇ./బి.టెక్. విద్యార్థుల కోసం విద్యార్థి ప్రవేశ కార్యక్రమంలో భాగంగా గోల్కొండ కోటను విద్యా మరియు సాంస్కృతిక యాత్రను నిర్వహించారు. ఈ సందర్శన విద్యార్థులకు హైదరాబాద్ చరిత్ర, శిల్పకళ, సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కల్పించడం తో పాటు, సహకార భావన, బృందపని నైపుణ్యాలు మరియు అనుభవాత్మక అభ్యాసంను ప్రోత్సహించడమే లక్ష్యంగా నిర్వహించబడింది. అధ్యాపకులు విద్యార్థులతో పాటు వెళ్ళి ఈ పర్యటనను మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దారని కళాశాల పి ఆర్ ఓ తెలిపారు. సిప్ చైర్మన్ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి పర్యటనలు విద్యార్థులకు మన సాంస్కృతిక వారసత్వంపై అవగాహన కలిగించడమే కాకుండా, విమర్శనాత్మక ఆలోచన, బృందపని, కుతూహలం వంటి భవిష్యత్తు ఇంజనీర్లకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు. సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో ఆసక్తి, అనుబంధం, సమగ్ర అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి" అని అన్నారు. ఈ పర్యటన ముగింపులో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకోవడంతో ఈ యాత్ర విద్యా మరియు సాంస్కృతిక పరంగా మరపురాని అనుభవంగా నిలిచింది.

## రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 21:- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో ఆంజనేయులు అనే రైతు పొలాన్ని సందర్శించి నానో యురియా వినియోగాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు నానో యూరియా పై పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నానో యూరియా సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఒక బస్తా యూరియా 500 మిల్లీలీటర్ల నానో యూరియాకు సమానం అన్నార.దీని వాడకం వల్ల పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చు ఒక 45 కేజీల యూరియా బస్తాను సుదూర ప్రాంతంలో రవాణా సౌకర్యం లేని పొలాలకు తరలించడం కష్టం కానీ 500 మిల్లీలీటర్ల రూపంలో ఉన్నటువంటి నానో యూరియా బాటిల్ ను సులువుగా పొలంకు తీసుకువెళ్లి పిచికారి చేసుకునే అవకాశం ఉందన్నారు.సాంప్రదాయ యూరియా పంటలకు వేసినప్పుడు కేవలం 30 శాతం మాత్రమే మొక్కలు తీసుకునే అవకాశం ఉంది.తద్వారా రైతులు అధిక మోతాదు లో యూరియాను వాడడం వల్ల చీడ పీడలు పెరిగి పెట్టుబడి ఖర్చులు పెరిగే అవకాశం ఉందన్నారు.ఈ నానో యూరియాలో పిచికారి చేయడం వల్ల 80% ఎరువులు మొక్కలకు నేరుగా అందే అవకాశం ఉందన్నారు.పంటలలో దిగుబడి 8 శాతం పెరిగే అవకాశం ఉంది.కావున రైతులు నూతన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించినటువంటి నానో యూరియాను వాడాల్సిందిగా మరియు ఈ నానో యూరియా వాడకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ మరియు ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రవీణ్ శ్రీనివాస్ సందీప్ మరియు ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 21:- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు గురువారం రోజు రామాయంపేట మండల మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బస్టాండ్ నుండి మెదక్ రోడ్డు ప్రధాన రహదారి గుండా తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కు బిజెపి నాయకులు మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల విషయమై తహసీల్దార్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు.లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ కౌన్సిల్ సభ్యులు రాగి రాములు మండల అధ్యక్షులు నవీన్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు దయానంద రెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బానప్పగారి సుధాకర్ రెడ్డి మండల మండల ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్ మండల ఉపాధ్యక్షులు వడ్ల శ్యామ్ లక్ష్మణ్ కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు సంగయ్య ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు శివలాల్ నాయక్ బీజేవైఎం అధ్యక్షులు శేఖర్ బూత్ అధ్యక్షులు మైలారం శ్యామల నరేష్ నాయక్ రావుల బాలరాజ్ ఏసు రెడ్డి కార్యకర్తలు కాసుల స్వామి భాను బాబు రజనీకాంత్ చందు ప్రదీప్ ఆశయ రాజయ్య దుబ్బయ్య దిలీప్ హరీష్ సాయి ప్రశాంత్ సిద్ధిరాములు ఆంజనేయులు స్వామి తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) ఆగస్టు 21:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో గురువారం రోజు గోల్పర్తి గ్రామం 7వార్డులో కలెక్టర్ పర్యటించి ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో 7వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా భారీ వర్షాలు పడ్డాయని,వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించామన్నారు.మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే ప్రజలందరూ వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,కాచి చల్లార్చిన నీటితో బాటు,వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలని ప్రజలందరూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ఇండ్ల నిర్మాణ పనులు వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ రెవెన్యూ శాఖకు రెండు ప్రతిష్టాత్మక అవార్డులు




అమరావతి : ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఏపీ రెవెన్యూ శాఖ రెండు స్కోచ్ అవార్డులు సొంతం చేసుకుందని ఏపీ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. 2025 సంవత్సరానికి గాను (ఆన్ లైన్ కోర్ట్ మేనేజ్మెంట్ సిస్టమ్), రీసర్వే 2.0కు రెండు స్కోచ్ అవార్డులు వచ్చాయని, వచ్చే నెల 20వ తేదీన ఢిల్లీలో అవార్డుల ఈ ప్రదానోత్సవం ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించినందుకు ఏపీ రెవెన్యూ శాఖకు స్కోచ్ అవార్డులు వచ్చాయని ఆయన చెప్పారు. రెవెన్యూ వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక సంస్కరణలకు స్కోచ్ సమ్మిట్ పెద్ద పీట వేసిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో అమలు చేస్తున్న రెవెన్యూ సంస్కరణలకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం ఆనందకరం అన్నారు. రెవెన్యూ పరిపాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు ఈ అవార్డులు నిదర్శనం అన్నారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులు, అధికారులు చేసిన కృషి కారణంగానే అవార్డులు దక్కాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు .

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు




అమరావతి : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మొత్తం 33 అజెండా అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరులశాఖ పనులకు సంబంధించి మరో 11 అంశాలకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలపగా.. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదముద్ర వేసింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష సంఘం%ొ%.'గా మార్పునకు కేబినెట్ ఆమోదముద్ర పడింది. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, కేబినెట్ నిర్ణయాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఈరోజు కేబినెట్ సమావేశంలో 33 అంశాలకు ఆమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ 4.0 ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది అన్నారు. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని, దీని ద్వారా ఎంఎస్ఎంఇ పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడనుందని వెల్లడించారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని మంత్రి పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ ఇదే.. క్లారిటీ ఇచ్చిన బొత్స



అమరావతి : ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఇక, ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్.. ఇవాళ రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు.. అలాగైతే ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కాగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని తాము భావించినా.. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్, తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. అయితే, ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..


## జంపన్న వాగును అభివృద్ధి చేస్తాం.. 29 ఎకరాల్లో స్మృతి వనం!



**హైదరాబాద్,** : సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మేడారం 'సమ్మక్క సారలమ్మ' జాతరకు వసతులు కల్పిస్తున్నాం అని తెలంగాణ మహిళ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క తెలిపారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారంకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని చెప్పారు. జంపన్న వాగును పర్యాటక శాఖతో కలిసి అభివృద్ధి చేస్తాం అని, స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తాం అని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది మేడారంలో జరిగే జాతర నిర్వహణ కోసం ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసింది. 'మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర జనవరి 28 నుంచి 31 వరకు జరుగుతుంది. మేడారం జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు రిలీజ్ చేసింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఏషియాలోనే అతిపెద్ద ఆదివాసీ జాతర మేడారంలో జరుగుతుంది. జాతర ముందస్తు పనుల కోసం సీఎం రేవంత్ రెడ్డి నిధులు కేటాయించారు. జంపన్న వాగు నుంచి ఊరి వరకు డివైడర్లతో డబుల్ రోడ్ వేస్తున్నాం. 29 ఎకరాల దేవాదాయ శాఖ భూమిలో స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నాము' అని మంత్రి సీతక్క చెప్పారు.

# డాక్టర్ ఏఐ.. మీ హెల్త్ కోచ్..!

### హెల్త్ ట్రాకర్ల డేటా విశ్లేషించే ఏఐలు వచ్చేస్తున్నాయి
### నిద్ర, స్ట్రెస్, ఫిట్‌నెస్.. అన్నింటికీ పర్సనల్ గైడెన్స్
### నిపుణులతో సరిసమానంగా 80% కచ్చితత్వం
### 'పర్సనల్ హెల్త్ కేర్'లో సరికొత్త విప్లవం



మీరు స్మార్ట్ వాచ్ లేదా స్మార్ట్ రింగ్ వంటి వేరబుల్స్ పెట్టుకుంటే.. ప్రతిరోజూ మీ వాచ్‌లో లేదా స్మార్ట్ ఫోన్‌లో ఓ లిస్ట్ కనిపిస్తుంది. ఎన్ని స్టెప్స్ నడిచారు? ఎంత సమయం నిద్రపోయారు? హార్ట్ రేట్ ఎలా ఉంది? స్లీప్ స్కోర్ ఎంత?.. ఇవన్నీ తెలుసుకోవచ్చు. ఇవన్నీ చూడడానికి కేవలం నంబర్లు. మనం నిత్యం అవి చెక్ చేసుకుంటూ లైఫ్ స్టైల్‌లో చేయాల్సిన మార్పుల గురించి ఆలోచిస్తాం. అప్పుడప్పుడు అనేక సందేహాలు కూడా వస్తుంటాయి. ఆ ట్రాకింగ్ డేటాలో నిజానిజాలేంటి? ఆ గణాంకాల గుట్టు ఎంత వరకూ శాస్త్రీయం అని మనమే గూగుల్ తల్లిని అడుగుతుంటాం. ఇకపై, మీకు ఆ శ్రమ అక్కర్లేదు. అన్నీ 'ఏఐ' చూసుకుంటుంది. స్మార్ట్ వాచ్‌లు, రింగ్‌లు, ఇతర వేరబుల్ ట్రాకర్లు సేకరించిన డేటాని విశ్లేషిస్తుంది. లైఫ్ స్టైల్‌లో ఎలాంటి మార్పులు చేసుకోవాలో చెబుతుంది. అంటే జిమ్‌లో ఫిట్‌నెస్ కోచ్‌లా, ఇంట్లో ఫ్యామిలీ డాక్టర్లా అన్నమాట! దిగ్గజ ఐటీ కంపెనీలన్నీ ఇప్పుడు 'ఏఐ' అప్‌డేట్స్‌పైనే వర్క్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే గూగుల్ గూటి నుంచి వచ్చిన జెమినై కూడా నిత్య నూతనంగా అప్‌డేట్ అవుతోంది. ఇప్పుడు కొత్తగా ఓ ఏఐ సిస్టమ్‌ని అడాప్ట్ చేసుకుంది. అదే 'పర్సనల్ హెల్త్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్' (పీహెచ్ఎల్ఎల్ఎమ్). ఇదో హెల్త్ కోచ్ మాదిరిగా పని చేస్తుంది. అంటే.. మనం వాడే యాపిల్ వాచ్, ఫిట్ బిట్ వంటి ఫిట్‌నెస్ ట్రాకర్ల నుంచి వచ్చే డేటాని తీసుకుంటుంది. విశ్లేషిస్తుంది. తగిన సలహాలు ఇస్తుంది. ఉదాహరణకి.. మీ నిద్ర క్వాలిటీ తగ్గిందా? వెంటనే అలర్ట్ అవుతుంది. తన నిఘా వ్యవస్థని అడుగుతుంది. మీరెంత సమయం సిస్టమ్‌పై వర్క్ చేస్తున్నారు, టైమ్‌కి తింటున్నారా లేదా.. ఇలా అన్నింటినీ ట్రాకర్స్ నుంచి తీసుకుని 'స్క్రీన్ టైమ్ తగ్గించాలి.. డైట్‌లో ఇలాంటి మార్పులు చేయాలి.. రాత్రి పడుకునే ముందు లైట్ ఫుడ్ తీసుకోవాలి' వంటి పలు సూచనలు చేస్తుంది. సో.. మన హెల్త్ ట్రాకర్లు.. కేవలం డేటా మెషీన్లు కాదు, పర్సనల్ హెల్త్ కోచ్‌లుగా కూడా సరికొత్త అవతారం ఎత్తనున్నాయన్నమాట.

### 850 కేసులను పరిశీలించి..

దేన్నయినా వెంటనే నిజం అని ఎలా నమ్ముతాం? శాస్త్రీయంగా ఓ నిర్ధారణకి రావాలి. అందుకే గూగుల్ కూడా ఈ ఏఐ లాంగ్వేజ్ మోడల్‌పై ప్రయోగాత్మకంగా పరిశీలన చేసింది. 'నేచర్' మెడిసిన్ జర్నల్‌లో వచ్చిన రిపోర్ట్ ప్రకారం.. పలు ఫిట్‌నెస్ ట్రాకర్ల నుంచి సేకరించిన 850 కేసులను గూగుల్ సేకరించింది. రియల్ టైమ్‌లో తీసుకున్న మొత్తం డేటాని ఏఐతో కంపైల్ చేస్తే.. 79% నిద్రకి సంబంధించిన ప్రశ్నలకు.. 88% ఫిట్‌నెస్ డేటాపై సరైన సమాధానాలు ఇచ్చిందట.హార్ట్ బీట్ డేటాపై సగటున 76% సరైన విశ్లేషణ చేసిందని గూగుల్ పరిశోధకులు ప్రకటించారు.

### ఎంత వరకు సురక్షితం?

'ఆహా!! ఏఐ ఓ అద్భుతమే' అని మనం ప్రశంసించినా.. కచ్చితంగా దానికి కూడా కొన్ని పరిమితులు ఉంటాయి. అందుకే దీనికి కూడా పరిధిని నిర్దేశించుకోవాలని ఆరోగ్య రంగ నిపుణులు చెబుతున్నారు. 'ఏఐ హెల్త్ కోచ్‌లు చెప్పేవి కేవలం సూచనలుగానే పరిగణించాలి. దాన్నే వైద్యుడిగా భావించకూడదు' అంటున్నారు. ఎందుకంటే కొన్నిసార్లు ఏఐ తప్పు అంచనాలు వేయొచ్చని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. పిల్లల కోసం వాడుతున్నట్లయితే కచ్చితంగా పేరెంటల్ కంట్రోల్స్ తప్పనిసరి. ఎప్పటికప్పుడు ప్రైవసీ సెట్టింగ్స్‌ను తప్పనిసరిగా చెక్ చేయాలి. ఎంత స్మార్ట్ అవుతున్నాయో అంతే సున్నితమైన డేటాను కూడా వేరబుల్స్ రికార్డ్ చేస్తున్నాయి. హార్ట్ రేట్, స్లీప్ ప్యాటర్న్స్, మానసిక స్థితికి సంబంధించిన సమాచారం లీక్ అయితే.. చాలా పెద్ద సమస్యే. సైబర్ సెక్యూరిటీ కట్టుదిట్టంగా లేకపోతే.. హెల్త్ డేటా వ్యాపార వస్తువైపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'పటిష్టమైన డేటా ప్రైవసీ రక్షణ, వాడేవారిలో డిజిటల్ అక్షరాస్యత.. రెండూ తోడైతే హెల్త్ ట్రాకర్స్, ఏఐ మనిషి లైఫ్‌కి చక్కని రక్షణ కవచాలుగా మారతాయి. కచ్చితంగా ఆరోగ్య రంగంలో విప్లవమే అవుతుంద'ని టెక్ నిపుణులు చెబుతున్నారు. యాపిల్ సంస్థ కూడా ఈ తరహా ఏఐ ఫీచర్స్ అందించేందుకు సిద్ధమవుతోంది. ఐఓఎస్ 18లో ఆరోగ్య సంబంధిత టూల్స్, ఏఐ ఆధారిత న్యూట్రిషన్ ట్రాకింగ్‌ను అందించేందుకు ప్రయోగాలు చేస్తోంది.

### మన గత చరిత్రనూ తవ్వి..

ఏఐ అందించిన ఈ ఫలితాల ఆధారంగా చూస్తే.. ఇది హెల్త్ ఎక్స్‌పర్ట్‌లు ఇచ్చిన సమాధానాలతో దాదాపు సమానమే. అంతేకాదు.. గూగుల్ పరిశోధకులు చెబుతున్న ప్రకారం.. పీహెచ్ఎల్ఎల్ఎమ్ వినియోగదారుల హెల్త్ రికార్డ్స్‌పై మరింత లోతైన విశ్లేషణ చేస్తుందట. రియల్ టైమ్ డేటానే కాకుండా ట్రాకర్ల నుంచి యూజర్ల హిస్టరీని కూడా ఏఐతో కంపైల్ చేస్తున్నారు గూగుల్ పరిశోధకులు. దీంతో మరింత నమ్మకమైన సూచనలు చేసేందుకు వీలవుతుందట. వినియోగదారులకు ఓ ఫ్యామిలీ డాక్టర్ లా సేవలు అందించేలా సిద్ధం చేస్తున్నామని ఏఐ రూపకర్తలు చెబుతున్నారు.

# మళ్లీ చివురించిన చెలిమి



ఏ దేశానికైనా ప్రథమ ప్రాధాన్యం స్వీయ ప్రయోజనాలు. ఆ తర్వాతే మిగిలినవన్నీ. గాల్వాన్ ఘర్షణల తర్వాత గత అయిదేళ్లుగా భారత్, చైనాల మధ్య ఏర్పడిన వివాదాలు అనేకానేక చర్చల పరంపర తర్వాత కూడా అసంపూర్ణంగానే ఉండిపోయిన నేపథ్యంలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ మన దేశంలో రెండురోజులు పర్యటించటం, ఇరు దేశాల మధ్యా ఏదో మేరకు సదవగాహన కుదరటం హర్షించదగ్గ పరిణామం. ఆయన ప్రధాని నరేంద్ర మోదీతోపాటు అంతకు ముందు విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఇరుగు పొరుగు అన్నాక సమస్యలు ఉంటాయి. ఒకటి రెండు పర్యటనలతోనో, రెండు మూడు దఫాల చర్చల్లోనో అవి పరిష్కారం కావాలంటే సాధ్యం కాకపోవచ్చు. అందుకు ఎంతో ఓరిమి, తమ వైఖరిపై అవతలి పక్షాన్ని ఒప్పించే నేర్పు అవసరం. దీర్ఘకాలం ఆ వివాదాలను కొనసాగనిస్తే మూడో దేశం తనకు అనుకూలంగా మలుచుకునే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. నిరుడు అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అప్పటికి నాలుగేళ్ల తర్వాత తొలిసారి కలుసుకున్నారు. ఇరు దేశాల సంబంధాలనూ సాధారణ స్థితికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే మొన్న జూన్‌లో కైలాస%-% మానససరోవర్ యాత్రకు భక్తులను అనుమతించేందుకు చైనా అంగీకరించింది. భారత్ సందర్శించే చైనా యాత్రికులకు మన దేశం పర్యాటక వీసాలు పునరుద్ధరించింది. ఈనెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో చైనాలోని తియాన్‌జిన్‌లో షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో వాంగ్ యీ వచ్చారు. ఆ సదస్సుకు మోదీ హాజరుకావాలంటే సుహృద్భావ సంబంధాలు అవసరమని కూడా చైనా భావించింది. ప్రధాని ఎస్‌సీఓ శిఖరాగ్ర సమావేశానికి హాజరైతే ఆయన ఏడేళ్ల అనంతరం చైనా సందర్శించి నట్టవుతుంది. వాస్తవాధీన రేఖ వెంబడి ఇరు దేశాల సైనికుల మధ్యా జరిగిన ఘర్షణల తర్వాత సైనికాధికారుల స్థాయిలో చాలా దఫాలు చర్చలు సాగాయి. అయినా సరిహద్దుల్లో ఏప్రిల్ 2020కి ముందున్న పరిస్థితులు ఏర్పడలేదు. ఆఖరికి కజాన్‌లో మోదీ%-%షీల మధ్య సమావేశం తర్వాత కూడా గత పది నెలల్లో చెప్పుకోదగ్గ ప్రగతి లేదు. వాంగ్ యీ పర్యటన సందర్భంగా ఇరుదేశాలూ 12 అంశాల్లో కీలక నిర్ణయాలు తీసు కున్నాయి. రెండు దేశాల మధ్యా విమాన రాకపోకలను పునరుద్ధరించుకోవాలనీ, వివాదాస్పద సరిహద్దు సమస్యపై చర్చించేందుకు మూడు వేర్వేరు బృందాలు ఏర్పాటు చేసుకోవాలనీ తీర్మా నించాయి. సరిహద్దు విషయంలో ఇప్పుడు పనిచేస్తున్న బృందంతో పాటు తూర్పు, మధ్య సెక్టార్లకు సంబంధించి వేర్వేరు బృందాలు ఏర్పడితే త్వరితగతిన పరిష్కారం సాధించవచ్చని ఇరు దేశాల విదేశాంగమంత్రులూ భావించారు. అలాగే వాణిజ్యాన్ని పెంచుకోవటానికి సరి హద్దుల్ని మళ్లీ తెరవాలని నిర్ణయించారు. లిపూలేఖ్ పాస్, షిప్కి లా పాస్, నాథూ లా పాస్‌ల గుండా ఈ వాణిజ్యం సాగుతుంది. అలాగే పరస్పరం పెట్టుబడుల ప్రవాహానికి కూడా అనుమ తిస్తారు. అన్నిటికన్నా ముఖ్యం - అరుదైన ఖనిజాల ఎగుమతులకు చైనా అంగీకరించటం. స్మార్ట్ ఫోన్‌ల నుంచి ఫైటర్‌జెట్ల వరకూ, విండ్ టర్బైన్‌ల నుంచి ఎలక్ట్రిక్ కార్ల వరకూ ఉత్పాదన ప్రక్రియలో ఈ అరుదైన ఖనిజాలు అత్యవసరం. ఇవి ప్రపంచంలో 99 శాతం చైనాలోనే లభ్యమవుతాయి. వీటితోపాటు ఎరువుల ఎగుమతులపై లోగడ విధించిన నిషేధాన్ని తొలగించ టానికి చైనా అంగీకరించటం ఈ పర్యటనలో ప్రధానాంశం. మన రైతులు ఎక్కువగా మొగ్గు చూపే డీఏపీ ఎరువులు చైనాలో ఉత్పత్తవుతాయి. రెండుచోట్లా ప్రవహించే నదీజలాలపై డేటాను ఇచ్చిపుచ్చుకోవటానికి భారత్, చైనా అంగీకరించాయి. త్రీగోర్జెస్ డ్యామ్‌ను మించిన స్థాయిలో బ్రహ్మపుత్ర నదిపై 16,000 కోట్ల డాలర్ల వ్యయంతో భారీ ఆనకట్ట నిర్మించాలని చైనా తలపెట్టిన నేపథ్యంలో నదీ జలాల డేటాపై అంగీకారం కుదరటం హర్షించదగ్గది. చర్చల తర్వాత తాజా ప్రపంచ పరిణామాలపై వాంగ్ యీ విడుదల చేసిన ప్రకటనలో పరోక్షంగా అమెరికా వ్యవహారశైలిపై విమర్శలుండటం గమనార్హం. స్వేచ్ఛా వాణిజ్యాన్నీ, అంతర్జాతీయ సంబంధాలనూ భగ్నం చేసేలా కొందరు ఏకపక్షంగా బెదిరింపులకు దిగుతున్న పర్యవ సానంగా అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని ఆయన ప్రస్తావించారు. ఆధిపత్య ధోరణులు ఏ రూపంలో ఉన్నా గట్టిగా ప్రతిఘటించటం చాలా అవసరం. ఏదేమైనా ఇరుదేశాలూ సాధ్యమైనంత త్వరగా సరిహద్దు సమస్యకు పరిష్కారం అన్వేషించగలిగితే, ఉగ్రవాదం అంతానికి చేతులు కలిపితే... ప్రధాని మోదీ చెప్పినట్టు అది రెండు దేశాల మధ్య మాత్రమే కాదు, ఆసియా ఖండంలోనే కాదు... యావత్ ప్రపంచశాంతికీ, సౌభాగ్యానికీ దోహదపడుతుంది. సాధ్యమైనంత త్వరగా అది సాకారం కావాలని ఆశించాలి.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం మాటేమిటి?




రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను హననం చేసే కుయుక్తులు ఓ వైపు.. వాటిని కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్న శక్తులు మరోవైపు ఈ రెండింటి పోరులో ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారనే అంశాలను పక్కన బెడితే ఈ రెంటిలో ఎవరు ఎటు నిలబడ్డారనేది కీలకం. గత లోక్‌సభ ఎన్నికల్లో నియంతృత్వ మోడీ సర్కారును గద్దె దించేందుకు ఏకమైన వివిధ పార్టీలు ఇండియా బ్లాక్‌గా ఏర్పడి పోరాడాయి. నయా ఫాసిజపు పోకడలున్న ఎన్డీయే కూటమిని అధికారం నుంచి దింపలేక పోయినా, దాని సీట్ల సంఖ్యను మాత్రం ఇండియా బ్లాక్ గణనీయంగా తగ్గించ గలిగింది. అదే విశ్వాసం, అదే నమ్మకంతో ఇప్పుడు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, తెలంగాణ బిడ్డ, తెలుగువాడైన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని తమ కూటమి తరపున ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఇండియా బ్లాక్ ప్రకటించింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలు ప్రారంభమైన కొద్ది రోజులకే గత నెల 21న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ తన పదవికి రాజీనామా చేయటం తీవ్ర చర్చనీయాంశమైంది. దీంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది. అనారోగ్య సమస్యల వల్ల తాను పదవి నుంచి వైదొలుగుతున్నానని ధన్‌కర్ ప్రకటించినప్పటికీ అసలు కారణాలు వేరే ఉన్నాయనేది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు బయటపడిన వ్యవహారం పైనా, ఆయనపై రాజ్యసభలో ప్రతిపాదించిన అభిశంసన తీర్మానంపైనా, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ యాదవ్ అభిశంసన కోసం తన ముందుకు వచ్చిన లేఖపైనా సభలో స్పందించటమే ఆయన కొంపముంచింది. వర్మ, యాదవ్‌లపై వచ్చిన అభిశంసనల తీర్మానాలకు సంబంధించి యాభై మంది సభ్యుల మద్దతుంటే ముందుకు వెళతానంటూ విస్పష్టంగా ప్రకటించటమే ధన్‌కర్‌కు తీవ్ర ఇబ్బందులు తెచ్చిపెట్టింది. ఈ రెండు తీర్మానాలను ప్రకటించిన వెంటనే ఆయన సభ నుంచి వెళ్లిపోవటం గమనార్హం. ఆ వెంటనే తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ధనకర్ ప్రకటించటం ఈ రెండు ఘటనల మధ్య ఏం జరిగిందనేది భారత రాజకీయాల్లో జరుగుతున్న విచిత్ర, విపత్కర పరిణామాలకు పరాకాష్ట. ఆ తర్వాత ధన్‌కర్ ఎక్కడున్నారో చెప్పాలంటూ శివసేన ఎంపీ సంజయ్ రౌత్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాయటం ధన్‌కర్ పట్ల కేంద్రం అనుసరిస్తున్న తీరుకు నిదర్శనంగా చెప్పొచ్చు. భారత అత్యున్నత చట్ట సభ అయిన రాజ్యసభ అధ్యక్షుడికే ఇంతటి అవమానం జరిగిన క్రమంలో ఇక రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికత్వం మాటేమిటి? అసలు ఈ పదాలను మోడీ సర్కారు పరిగణనలోకి తీసుకుంటుందా? సమాఖ్య స్ఫూర్తికి భిన్నంగా రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తూ, వాటిని మున్సిపాల్టీలకంటే అధ్వాన్నంగా మార్చిన బీజేపీ, దాని పరివారం నిధులివ్వాలని అడిగితే మేం చెప్పినట్టే నడుచుకోవాలి, మేం చెప్పిన పద్ధతుల్లోనే పథకాలను అమల్జేయాలి, లేదంటే మీకు ఒక్క పైసా కూడా ఇవ్వమంటూ రాష్ట్రాల మెడమీద కత్తి పెట్టటం అత్యంత దుర్మార్గం, రాజ్యాంగ విరుద్ధం. పొద్దున లేస్తే హిందూ మతం, హిందూ ధర్మం ప్రమాదంలో పడ్డాయంటూ ఊదర గొట్టే కాషాయ నేతలు ఈ దేశాన్ని రెండొందల ఏండ్లపాటు బ్రిటీష్ వారు, అంతకుముందు ఎంతోమంది ముస్లిం రాజులు పరిపాలించినప్పుడు కూడా ఆ మతం ప్రమాదంలో పడలేదనే విషయాన్ని అంగీకరిస్తారా? మరి ఇప్పుడు అసలైన హిందువునని చెప్పుకునే మోడీ హయాంలో హిందూ ధర్మం ప్రమాదంలో పడిందంటూ గగ్గోలు పెట్టటం దేనికి సంకేతం? నిత్యజీవిత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చి, పబ్బం గడుపుకోవాలన్నదే మోడీ ఎత్తుగడ. అందులో భాగంగా ఏం మాట్లాడేందుకైనా, ఏం చేయటానికైనా ఆయన పరివారం సిద్ధం.ఇలాంటి పరిణామాల నేపథ్యంలోనే వచ్చిన ఉప రాష్ట్రపతి ఎన్నిక ఇప్పుడు ఇండియా బ్లాక్‌కు ప్రతిష్టాత్మకం. దేశానికి, ప్రజలకు అత్యంత కీలకం. పార్లమెంటు, రాజకీయ విలువలు జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న వేళ కార్పొరేట్లు, మతోన్మాదుల గొలుసు కట్టు బంధపు విష కౌగిలిలో దేశం నలిగిపోతున్న ప్రస్తుత తరుణంలో దాన్ని కాపాడుకునేందుకు ఇండియా బ్లాక్ తన ప్రతినిధిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బరిలోకి దింపింది. 1988 నుంచి ఇప్పటిదాకా 37 ఏండ్లపాటు న్యాయవాద వృత్తిలో అపార అనుభవం గడించిన ఆయన్ను దేశ ఉపాధ్యక్షుడి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేసుకోవటం ముదావహం. హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్ నుంచి సుప్రీంకోర్టు అదనపు న్యాయమూర్తి వరకు అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకం. జస్టిస్ సుదర్శన్ రెడ్డి వెలువరించిన పలు తీర్పులు మానవ హక్కులు, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు దోహదపడ్డాయి. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టు తెలుగు రాష్ట్రాలకు చిరపరిచితులైన ఆయనకు ఆత్మప్రబోధానుసారం ఓటేసి, గెలిపించటం తెలంగాణ, ఏపీలోని ఎంపీలందరి విద్యుక్త ధర్మం. ప్రజాస్వామిక హక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు అది అత్యంత ఆవశ్యకం.

# ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నామినేషన్ దాఖలు



న్యూఢిల్లీ : ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి గురువారం తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇండియా బ్లాక్ నేతల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ఎన్‌సిపి (ఎస్‌సిపి) చీఫ్ శరద్ పవార్, సమాజ్‌వాది పార్టీ ఎంపి రామ్‌గోపాల్ యాదవ్, డిఎంకె ఎంపి తిరుచ్చి శివ, శివసేన (యుబిటి) ఎంపి సంజయ్ రౌత్ సహా పలువురు నేతలు హాజరయ్యారు. అన్ని పార్టీలకతీతంగా తనకు మద్దతు లభిస్తుందని జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. తాను ఏపార్టీకి చెందిన వాడిని కానందున అందరూ ఆదరిస్తారని నమ్ముతున్నానని అన్నారు. ఇది సంఖ్యల కోసం జరిగే ఎన్నిక కాదని భావజాల పోటీ అని స్పష్టం చేశారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందుగా ఆయన పార్లమెంట్ ఆవరణలోని సంఘ సంస్కర్త జ్యోతీబా పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్ సెప్టెంబర్ 9న జరగనుంది. అదే రోజు లెక్కింపు చేపట్టనున్నట్లు ఎన్నికల సంఘం (ఇసి) ప్రకటించిన సంగతి తెలిసిందే. నామినేషన్ల దాఖలుకు చివరి తేది ఆగస్ట్ 21. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఆగస్ట్ 25. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుండి ప్రారంభమయ్యాయి. సమావేశాల మొదటిరోజున జగదీప్ ధన్‌ఖర్ అనారోగ్య కారణాలతో ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయడంతో ఆ పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# చమురు కొనుగోలుపై భారత్‌కు 5 శాతం అదనపు రాయితీని ప్రకటించిన రష్యా



మాస్కో : రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్నందుకు అమెరికా భారత్‌పై ప్రత్యక్షంగా, పరోక్షంగా 50 శాతం సుంకాలను విధించింది. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నే బహిరంగంగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా భారత్ చమురు కొనుగోలుపై ఐదు శాతం అదనపు రాయితీని రష్యా ప్రకటించింది. అమెరికా భారత్‌పై కఠినమైన చర్యలు తీసుకున్నప్పటికీ.. తమ వ్యూహాక భాగస్వామి అయిన భారత్‌తో చమురు వాణిజ్యాన్ని కొనసాగిస్తుందని రష్యా బుధవారం స్పష్టం చేసింది. భారత్‌లోని రష్యన్ విదేశాంగ ప్రతినిధి రోమన్ బాబుష్కిన్ మీడియాతో మాట్లాడుతూ.. 'భారత్ మా చమురును కొనుగోలును ఆపదని మేము ఆశిస్తున్నాము. భారత్ మాకు నిజమైన వ్యూహాత్మక భాగస్వామ్యం గల దేశం. అయితే రష్యాతో ఉన్న భాగస్వామ్యం వల్ల భారత్‌కు ఎదురయ్యే సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. భారత్ చమురు కొనుగోళ్లపై రష్యా ఐదు శాతం అదనపు రాయితీ ఇచ్చే అవకాశం ఉంది. ఈ రాయితీ ఇరు దేశాల ద్వైపాక్షిక చర్చలకు లోబడే ఉంటుంది' అని ఆయన అన్నారు. రాజకీయ పరిస్థితులు మారుతున్నప్పటికీ భారత్‌తో చమురు ఎగుమతులు గతంలో మాదిరిగానే కొనసాగుతాయి అని రష్యా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ ఎవ్జెనీ గ్రివా అన్నారు. అమెరాకా సుంకాలు విధించిన నేపథ్యంలో రష్యా ఎలా ఎదుర్కోనుందని మీడియా ప్రతినిధులు ఆయనను ప్రశ్నించినప్పుడు.. దానికి ప్రత్యేక విధానాలు ఉన్నాయి అని గ్రివా బదులిచ్చారు. ఈ సమయంలోనే.. భారత్ తమకు మిత్ర దేశం అని చెప్పుకుంటున్న అమెరికాపై బాబుష్కిన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. 'స్నేహితులు ఇలా ప్రవర్తించరు. అమెరికా తెచ్చిన విధానం ద్వంద్వ ప్రమాణాలను చూపుతుంది. భారత్‌పై నమ్మకం లేకపోవడం, బ్లాక్‌మెయిల్ చేయడం, అనవసరమైన విషయాలపై ఒత్తిడి చేయడం వంటివి ఆ దేశ జాతీయ ప్రయోజనాలను అగౌరవపరచడమే' అని ఆయన అన్నారు. రష్యాతో సంబంధాలపై భారత్‌ను బెదిరించడం ఇదే మొదటిసారి కాదు అని ఆయన అన్నారు. అమెరికా అవలంబిస్తున్న విధానాలను తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తున్నాము. దీనికి తగ్గట్టుగా తాము కూడా కొత్త మార్గాలను కనుగొంటాము బాబుష్కిన్ మీడియాతో అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధానికి భారత్ చమురు కొనుగోలు చేస్తూ రష్యాకు నిధులను సమకూరుస్తుంది. దీనిని ఆపాలి అని వైట్ హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో తాజాగా ఫైనాన్షియల్ టైమ్స్‌లో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు. నవారో ఆర్టికల్ ప్రచురితమైన రెండు రోజుల తర్వాత రష్యా స్పందించింది.

# రెండు శ్లాబుల జిఎస్‌టి ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం



న్యూఢిల్లీ : వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) రేటు హేతుబద్ధీకరణకు మంత్రుల బృందం (జిఒఎం) ఆమోదం తెలిపింది. పన్ను శ్లాబ్‌ల సంఖ్యను కుదించాలనే కేంద్రం ప్రణాళికను రాష్ట్ర ఆర్థికమంత్రి ఆమోదించిన సంగతి తెలిసిందే. గురువారం నిర్వహించిన కీలక సమావేశంలో బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఎదుట ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం నాలుగు రేట్లు 5,12,18,28శాతం స్థానంలో కేవలం రెండు (5,18) ప్రధాన శ్లాబ్‌లను మాత్రమే విధించాలని



కేంద్రం నిర్ణయించింది. కొత్త స్లాబ్ ప్రకారం..'మెరిట్' వస్తువులు మరియు సేవలుపై 5 శాతం జిఎస్‌టి ఉండనుంది. ఇతర ప్రామాణిక వస్తువులు 18శాతం శ్లాబ్ రేట్ పరిధిలోకి రానున్నాయి. ఈ ప్రతిపాదనలకు జిఒఎం ఆమోదం తెలిపిందని, ఈ నిర్ణయాన్ని జిఎస్‌టి కౌన్సిల్‌కు సిఫారసు చేయనున్నట్లు సామ్రాట్ చౌదరి తెలిపారు. సెప్టెంబర్‌లో జరగనున్న తదుపరి సమావేశంలో జిఎస్‌టి కౌన్సిల్ సిఫారసులపై తుది నిర్ణయం తీసుకోనుంది. రేటు హేతుబద్ధీకరణలో భాగంగా, ప్రస్తుతం 12శాతంగా ఉన్న సుమారు అన్ని వస్తువులు 5శాతం శ్లాబ్‌లోకి రానున్నాయి. 28శాతం పన్ను శ్లాబ్‌లో ఉన్న వస్తువులు 18శాతంలోకి రానున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య మరియు జీవిత బీమా ప్రీమియంలపై జిఎస్‌టిని మినహాయించాలనే కేంద్రం సూచనను కూడా జిఒఎం సమీక్షించింది. పలు రాష్ట్రాలు ఈ నిర్ణయానికి మద్దతు తెలిపాయి. కేంద్ర ప్రతిపాదనలో సిన్ గూడ్స్‌పై (మద్యం, పొగాకు, మాదక ద్రవ్యాలు, జూదం, శీతల పానీయాలు, ఫాస్ట్‌ఫుడ్, కాఫీ, చక్కెర మరియు పోర్నోగ్రఫీలు ) 40శాతం అధిక లెవీ కొనసాగుతుంది.

# 'మార్వాడీ' సమస్యకు రాజకీయ రంగు?



ఎంత పాత తెలుగు సినిమాలోనైనా నగలు తాకట్టు లేదా కొనే దుకాణాన్ని చూపే సన్నివేశంలో తలపై టోపీ పెట్టుకొని, వచ్చి రాని తెలుగు మాట్లాడే మార్వాడీనే చూపిస్తారు. అంటే తెలుగు ప్రేక్షకుడు ఆ వ్యాపారంలో మరొకరిని అంగీకరించడనే భావన అప్పుడే సినిమా వాళ్లలో ఏర్పడింది. మద్రాస్ వీధుల్లో చిత్రీకరించిన తెలుగు సినిమాలో ఇలా ఉందంటే సుమారు వందేళ్ల క్రితమే మార్వాడీలు ఈ రెండు రాష్ట్రాల్లో అలా స్థిరపడ్డారన్నమాట. డబ్బు, పెట్టుబడితో ముడిపడిఉన్న సకల వ్యాపారాల్లో వారు బ్రిటిష్ కాలంలోనే దేశమంతా విస్తరించారు. తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఆ విస్తరణకు లోబడిన ప్రాంతాలే. యాభై, అరవై ఏళ్ల క్రితమే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో మార్వాడీ భోజనాలయ్ ఉండేది. అందులో కేవలం ఉత్తరాది వంటకాలు వడ్డించినా అందరూ తినేవారు. ఆ హోటల్‌కు ఒక జాతిని తెలిపే పేరు పెట్టడంలో ఎన్నో అర్థాలున్నాయి. ఇప్పుడైతే దేశంలో మార్వాడీ అంటే తెలియనివారు ఉండరని చెప్పవచ్చు. ఆ పదం కొన్ని సందర్భాల్లో విశేషణంగా కూడా వాడతారు. అధిక వడ్డీతో తీరని అప్పును 'అది మార్వాడీ వడ్డీ' అని చెప్పుకుంటారు. వ్యాపార విషయాల్లో సాటి మనుషులతో మార్వాడీ నిర్దయగా, నిరంకుశంగా ఉంటాడనడానికి ఇవి తార్కాణాలు. అయితే ఈ కారణాలతో జాతి మొత్తాన్ని ఒక్క గాటన కట్టలేము. ఎందుకంటే దేశంలో ఎన్నో పరిశ్రమలు స్థాపించిన బిర్లా, మిట్టల్, దాల్మియా, బజాజ్, జిందాల్ కుటుంబాలు కూడా మార్వాడీ సంతతే. అయినా సరే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో మార్వాడీలకు వ్యతిరేకంగా లేవనెత్తిన ఉద్యమాలను కూడా తప్పుపట్టలేము.. అసోం రాష్ట్రంలో ఆగస్టు, 13 న ఒక మార్వాడీ యువకుడు 17 ఏళ్ల అస్సామీ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక అస్సామీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. రాజీపడిన ఆ యువకుడి కుటుంబం క్షమాపణ చెప్పక తప్పలేదు. ఇంతటితో ఆగకుండా అస్సామీ సంఘాలు కొన్ని డిమాండ్లను కూడా మార్వాడీలు ముందుంచాయి. స్థానికుల భూములు కొనవద్దని, దుకాణాల్లో 90% అస్సామీలకే ఉద్యోగాలు ఇవ్వాలని, దుకాణాల బోర్డులను హిందీలో కాకుండా స్థానిక భాషలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. డిసెంబర్ 2023 లో బెంగళూరులోని చిక్కపేటలో మార్వాడీలు దుకాణాల బోర్డు విషయంలో కన్నడ భాషను పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా చిన్న అక్షరాలు వాడుతున్నారని కన్నడ సంఘాలు గొడవకు దిగాయి. చివరకు ఇంగ్లీషులో చిన్న, కన్నడంలో పెద్ద అక్షరాలతో దుకాణాల బోర్డులు మార్చక తప్పలేదు. పదేళ్ల క్రితం ఒడిశాలో ఓ సంఘటన మూలంగా మార్వాడీల ఆస్తుల ధ్వంసమే జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణకు వెళ్లిన యువకులతో ఓ మార్వాడీ దుకాణదారు అవమానకరంగా మాట్లాడడంతో ఈ గొడవ మొదలైంది. దాంతో స్థానికులపై పట్టింపులేని మార్వాడీలు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి అనే నినాదం మార్మోగింది. ఈ సెగ బీహార్, పశ్చిమబెంగాల్‌కు కూడా పాకే ప్రమాదాన్ని రాజకీయ ప్రమేయంతో నిలువరించారు. 2021లో మెదక్ జిల్లా తూప్రాన్ లో 'మార్వాడీ హటావో, తూప్రాన్ బచావో' అనే ఆందోళన మొదలవగా స్థానిక అగర్వాల్ సంఘ నేతలు దీన్ని సామరస్యంగా పరిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగమని, సమాజానికి తిరిగి ఇవ్వడం మా బాధ్యత అని చెప్పి వారు స్థానికులను శాంతింపజేశారు. తిరిగి ఇప్పుడు అమనగల్‌లో మార్వాడీలకు వ్యతిరేకంగా ఆందోళన మొదలైంది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చినవారు స్థానికుల వ్యాపారాలను దెబ్బ తీస్తున్నారు. మడిగెల కిరాయిలుపెంచి స్థానిక వ్యాపారుల షాపులు మూతబడేలా చేస్తున్నారని వారి వాదన. దీనికి నిరసనగా స్థానిక వ్యాపారస్థులు ఈ నెల 18న తలపెట్టిన అమనగల్ బంద్ అందరి దృష్టిలో పడింది. అయితే వివిధ కారణాల వల్ల బంద్‌ను వాయిదా వేసినట్లు వారు ప్రకటించారు. ఇప్పుడు హైదరాబాద్ కేంద్రంగా మార్వాడీ గో బ్యాక్ నినాదం సవ్వడి పెరుగుతోంది. ఈ మధ్య సికింద్రాబాద్‌లో పార్కింగ్ విషయంలో వచ్చిన గొడవలో మార్వాడీ వ్యక్తులు ఒక యువకుడిపై చేసిన దాడి ఇందుకు మూలమైంది. వివిధ స్థానిక అస్తిత్వ సంఘాలు, ఉద్యమకారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి మొత్తం మార్వాడీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రకటనలు ఇస్తున్నారు. స్థానికుల్లో పెల్లుబికిన ఈ విమర్శ, అసహనం నుండి మార్వాడీలను కాపాడేందుకు బిజెపి నేతలు, హిందుత్వవాద సంఘాలు ముందుకు వచ్చాయి. మార్వాడీలపై అసహనానికి వాస్తవ కారణాలేంటి, వాటిని ఎలా సద్దుమణిగేలా చేయాలి అనే దిశలో నేతలు ఆలోచించకుండా మార్వాడీలు హిందూ సమాజ ధర్మపరిరక్షకులు అని బండి సంజయ్ కితాబునీయడం విచిత్రంగా ఉంది. స్థానిక హిందూ సంఘాల పెద్దలు, బిజెపి నేతలు కొందరు ఈ మార్వాడీ వ్యతిరేకతను పాకిస్తాన్ సృష్టి అంటున్నారు. కమ్యూనిస్టులు దీనికి వంతపాడుతున్నారు అంటున్నారు. రోహింగ్యాల ప్రస్తావన తెస్తున్నారు. ఈ మాటలతో అసలు సమస్యను పక్కదారి పట్టించడమే వారి ఉద్దేశం. మార్వాడీలు ఉత్తర భారత మూలాలున్నవారు. దేశాన్ని పాలించేవారు కూడా హిందువాద ఉత్తర భారతీయులే. స్థానికుల బాధను పట్టించుకుని మద్దతుగా నిలిస్తే ఢిల్లీ పెద్దల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. తమ పార్టీకి వారి అంగ, అర్థబలం అవసరమని స్థానిక ప్రజలను నిర్లక్ష్యం చేస్తూ బిజెపి ఇక్కడ రాజకీయంగా నష్టపోయే ప్రమాదం కూడా ఉంది. ఈ మార్వాడీ వ్యతిరేకతకు బిజెపి నేతలు ఎన్ని సాకులు చెప్పినా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.

# పాత్రికేయులు దేశద్రోహులా!



ఎలాంటి విమర్శలు, వ్యాఖ్యలను సహించలేని కక్షపూరిత రాజకీయ నాయకుల పాలనలోని రాష్ట్రాల్లో పత్రికలపైన, జర్నలిస్టులపైన ప్రతీకార చర్యలు నిరాఘాటంగా సాగుతున్నాయి. పాలకవర్గాల లోపాలను, అవకతవకలను ఎత్తిచూపిస్తూ పాత్రికేయులు ప్రచురించిన సమీక్షల ఆధారాలపై సరైన దర్యాప్తు, పరిశీలన చేయకుండా పనికిమాలిన కేసులు బనాయించడం ఆయా రాష్ట్రాల్లోని పోలీస్ యంత్రాంగం దినచర్యగా మారింది. ఇదే తరహాలో అసోం లోని 'ది వైర్' మీడియా సంస్థకు చెందిన సీనియర్ జర్నలిస్టులు సిద్ధార్థ వరదరాజన్, కరణ్ థాపర్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడం దేశంలోని పత్రికా రంగంలో చర్చనీయాంశమైంది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 కింద క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆ జర్నలిస్టులపై దేశద్రోహం కేసు నమోదు చేశారు. ఆగస్టు 12న ఈ సమన్లు జారీ అయ్యాయి. ఇది పోలీసుల ప్రతీకార చర్యగా విమర్శలు వస్తున్నాయి. కొత్త దేశద్రోహ చట్టం (సెక్షన్ 152) రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ 'ది వైర్' మీడియా సంస్థ సుప్రీం కోర్టుకు పిటిషన్ దాఖలు చేసింది. అసోం పోలీసులు బలవంతంగా ఎలాంటి నిర్బంధ చర్యలు జర్నలిస్టులపై తీసుకోకుండా రక్షణ కల్పించాలని కోరింది. దీనిపై సుప్రీం కోర్టు ఆగస్టు 12న నోటీస్ జారీ చేసింది. అదే రోజున అసోం క్రైమ్ బ్రాంచి సమన్లు జారీ కావడం గమనార్హం. మోరిగావ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుతో సంబంధ లేకుండా ఆపరేషన్ సిందూర్ గురించి 'ది వైర్'లో వెలువడిన కథనంపై ఈ సమన్లు జారీ అయ్యాయి. దీన్ని బట్టి సుప్రీం నోటీసును కూడా పట్టించుకోకుండా పోలీసులు సమన్లు జారీ చేయడంలో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరించారో స్పష్టమవుతోంది. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసిన తేదీ ఆ సమన్లలో లేదు సరికదా ఎటువంటి నేరానికి పాల్పడ్డారో, ఏ కారణంతో సమన్లు ఇస్తున్నారో ఎలాంటి వివరాలు లేకపోవడాన్ని 'ది వైర్' ఎత్తి చూపించింది. ఎఫ్‌ఐఆర్‌లను రహస్యంగా ఉంచడం పోలీసుల బెదిరింపులకు సాక్షంగా 'ది వైర్' ఆరోపించింది. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 బ్రిటిష్ వలసవాద పాలన నాటి భయపెట్టే దేశద్రోహ చట్టం వంటిదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సెక్షన్ కింద నమోదైన కేసుల విచారణ 2022 లో కోర్టు ఎటూతేల్చకుండా ఆపేసింది. ఇది వరకటి దేశద్రోహ చట్టం కన్నా ఇప్పుడు సెక్షన్ 152 చట్టం అత్యంత ప్రమాదకరమైన నిబంధనలతో మరింత భయంకరంగా తయారైంది. అధిక ప్రమాణాలను నిర్దేశించడాన్ని తక్కువ చేస్తుంది. సెక్షన్ 124 ఎ ప్రకారం అసంతృప్తిని ప్రేరేపించారనడానికి స్పష్టమైన ఉద్దేశాన్ని నిరూపించాలన్న నిబంధన ఉన్నప్పటికీ దానికి భిన్నంగా సెక్షన్ 152 ప్రకారం హాని కలిగించే ఉద్దేశం లేనప్పటికీ 'తెలిసింది' వంటి పదాలు ప్రాసిక్యూషన్‌కు వీలు కల్పిస్తాయి. 'సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రత' ఈ పదాల చుట్టూ ఉన్న అస్పష్టమైన భాష చట్టపరమైన దర్యాప్తు సంస్థలకు ప్రమాదకరమైన అక్షాంశాన్ని అందిస్తుంది. ప్రభుత్వ పాలనా విధానపరమైన విమర్శలు వంటి చట్టబద్ధమైన చర్యలు కూడా ఐక్యతకు హాని కలిగించేవిగా భావించవచ్చు. స్పష్టమైన నిర్వచనాలు లేదా రక్షణలు లేకుండా కేవలం ఉత్తినే అభిప్రాయాలను వ్యక్తం చేసిన వ్యక్తులను కూడా సెక్షన్ 152తో టార్గెట్ చేయవచ్చు. దీనిని సాకుగా తీసుకుని పాలకవర్గాలు బెదిరించవచ్చు. ఈ 152 సెక్షన్ దేశసమగ్రతకు భంగం కలిగిస్తున్నారన్న అనుమానంతో ఎవరినైనా ప్రాసిక్యూట్ చేసి జీవిత ఖైదు లేదా ఏడేళ్ల జైలు శిక్ష విధించే ప్రమాదం ఉంటుంది. దీనికి బెయిల్ కూడా మంజూరు కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులపై ఈచట్టం నేరం మోపుతుంది. పత్రికా స్వాతంత్ర్యాన్ని అణగ దొక్కుతుంది. పోలీస్‌ల బలవంతపు నిర్బంధాల నుంచి జర్నలిస్టులను రక్షించేటప్పుడు 'ది వైర్' కేసులో కోర్టు జోక్యం చేసుకుని సెక్షన్ 152 రాజ్యాంగ చెల్లుబాటును సమగ్రంగా పరిశీలించవలసిన అవసరం ఉంది. దీని దుర్వినియోగాన్ని కూడా గమనించక తప్పదు. పటిష్టమైన న్యాయ పర్యవేక్షణ లేకుండా, స్పష్టమైన ఆదేశాలు లేకుండా అసోం పోలీసుల ధిక్కార ధోరణిని చూస్తుంటే సెక్షన్ 152ని ఆయుధంగా చేసుకుని అసమ్మతి వర్గాలపై ప్రయోగించే విపరీత విధానం కొనసాగుతుందని తెలుస్తోంది. ప్రజాస్వామ్య సమాజంలో ఇదివరకు లేదా ఇప్పుడు రాజ్యాంగ విరుద్ధమైన దేశద్రోహ చట్టాలకు చోటు లేదు. అలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాల ప్రమాదాన్ని గుర్తించవలసిన బాధ్యత కోర్టుపై ఉంది. మనదేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ రానురాను పాలకుల్లో నియంతృత్వ పోకడలు పెచ్చుమీరుతున్నాయి. పత్రికా స్వేచ్ఛకు అనేక ప్రతిబంధకాలు ఎదురవుతున్నాయి. పత్రికా స్వేచ్ఛ అంటే భావప్రకటన స్వాతంత్ర్యం.దేశంలో జరుగుతున్న పరిణామాలపై నిర్భయంగా అభిప్రాయాన్ని ప్రకటించే స్వేచ్ఛ. అలా ఎవరైనా పాత్రికేయులు తమ విధులను నిర్వర్తిస్తే వారికి రక్షణ కరవై ప్రాణాలతో చెలగాటమాడే దుస్థితి ఎదురైతే పత్రికా స్వేచ్ఛ అన్నది శూన్యమైనట్టే. ప్రజాస్వామ్య భవనానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పాత్రికేయం కూడా ఒకటి. అవినీతిని, అక్రమాలను బయటపెట్టే పరిశోధనాత్మక కథనాలకు, ప్రమాదం పొంచి ఉంటోంది. ఉత్తరప్రదేశ్‌లోని దైనిక్ జాగరణ్ దినపత్రిక విలేఖరి రాఘవేంద్ర వాజ్‌పాయ్‌ని పట్టపగలే కొందరు దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న కారణంపై 2023లో ఆన్‌లైన్ న్యూస్ పోర్టల్ న్యూస్‌క్లిక్ కార్యాలయాలపై కేంద్ర ప్రభుత్వమే దాడులు జరిపించడం మరిచిపోలేని విషాద ఘట్టం. మణిపూర్‌లో జర్నలిస్టుల కలాలు, గళాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలో మనదేశం 11 ర్యాంకులు కోల్పోయి, 150 నుంచి 161 స్థాయికి పడిపోయిన వాస్తవాన్ని మనం తెలుసుకోక తప్పదు.

# పెను విపత్తులపై పాలకుల మొద్దునిద్ర

మేఘ విస్ఫోటాలు, మెరుపు వరదలు.. ఇటీవలి కాలంలో తరచూ వినబడుతున్న మాటలివి. కుండపోత వర్షాల గురించే తప్ప, వీటి గురించి ఐదారేళ్ల కిందటి వరకూ ఎవరికీ అంతగా తెలియదంటే అతిశయోక్తి కాదు. హిమాలయ పర్వత ప్రాంతాల్లోనూ, దేశంలోని ఇతర పర్వత పంక్తుల్లోనూ ఈ మధ్యకాలంలో తరచూ చోటు చేసుకుంటున్న ఈ తరహా ప్రకృతి వైపరీత్యాలు వెన్నులో వణుకుపుట్టిస్తున్నాయి. మొన్న సంభవించిన మెరుపు వరదల్లో జమ్ము కశ్మీర్ లోని చిసోటీ అనే కుగ్రామం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఇప్పటికి 65మంది గల్లంతు కాగా, మరో వందమంది జాడ తెలియడం లేదు. ఇక్కడ మేఘ విస్ఫోటం జరిగిన సమయంలోనే, సరిహద్దులకు ఆవలివైపు పాకిస్తాన్ లోని ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్స్ లో పది గ్రామాలను భారీ వరదలు ముంచెత్తాయి. మూడువందల మందికి పైగా వరదల్లో కొట్టుకుపోయారు. ఇల్లూవాకిలీ కోల్పోయి అధిక శాతం మంది నిరాశ్రయులయ్యారు. ఇదంతా జరగడానికి పది రోజుల ముందు ఉత్తర కాశీని సైతం మేఘ విస్ఫోటం వణికించింది. గంగోత్రికి వెళ్లే మార్గంలోని ధరాలీ అనే గ్రామాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. యాభైమంది దుర్మరణం పాలు కాగా, వందలాది మంది జాడ ఇప్పటికీ తెలియలేదు. నేపాల్ కూడా తరచూ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతూ ఉండటం వింటూనే ఉన్నాం. సరిగ్గా ఏడాది క్రితం కేరళలోని వయనాడ్ లో పశ్చిమ కనుమలకు సమీపాన ఉన్న గ్రామాలపై కొండ చరియలు విరిగిపడి వందలాది మంది దుర్మరణం పాలైన సంఘటన గుర్తుండే ఉంటుంది. ఇదంతా చూస్తుంటే మంచుకొండలు, పర్వత పరిసర ప్రాంతాలు తరచూ మేఘవిస్ఫోటానికి, వరదలు, వర్షాల తాకిడికి గురవుతున్నట్లు అర్థమవుతుంది. దీనికంతటికీ కారణం వాతావరణ మార్పులేనని నిపుణులు చెబుతున్న మాటలు కొట్టిపారేయడానికి వీలు లేదు. అడవుల నరికివేత, పట్టణీకరణ పేరిట రోడ్లు, భవంతుల నిర్మాణం ఊపందుకోవడంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది.ఏదైనా ఒక ప్రాంతంలో గంట వ్యవధిలో వంద మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం సంభవించడాన్ని మేఘ విస్ఫోటమని అంటున్నారు. నిజానికి ఈ తరహా కుంభవృష్టి హిమాలయ రాష్ట్రాలకు కొత్తేమీ కాదు. అయితే, ఇటీవలికాలంలో వాటి తీవ్రత, సంభావ్యత పెరగడమే ఆందోళనకరం.

భారీ వర్షాలు కురవడానికి సముద్రాలు వేడెక్కడం, భూతాపం



వంటి వాతావరణ మార్పులు కారణమవుతున్నాయి. హిందూ మహాసముద్రంలో చోటు చేసుకుంటున్న ఈ రకమైన మార్పుల వల్ల భారత్ సహా పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్ తదితర దేశాలు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు గురవుతున్నాయి. వరుసగా కొన్ని రోజులపాటు అసలు వర్షాలే లేకపోవడం, అకస్మాత్తుగా కొన్ని రోజులపాటు కుండపోత వర్షాలు కురవడం వంటి సంఘటనలకు భూతాపమే కారణమన్నది శాస్త్రవేత్తల అభిప్రాయం. వయనాడ్, ధరాలీ, చిసోటీ గ్రామాల్లో చోటు చేసుకున్న ప్రకృతి వైపరీత్యాలు ఎన్నికలు, ఓట్ల చోరీ తాజా రాజకీయ పరిణామాల చాటున మరుగున పడిపోతున్నాయి. ఒకదాని వెంట ఒకటిగా సంభవిస్తున్న ఈ పెను ఉత్పాతాలపై దృష్టి సారించి, శాశ్వత పరిష్కారం కనుగొనాలన్న చిత్తశుద్ధి రాజకీయ వర్గాలలో కరవవుతోంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడం, మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు నష్టపరిహారం ప్రకటిస్తే చాలునన్న ధోరణి పాలకులలో ప్రబలిపోతోంది. దేశవ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడే అవకాశం ఉందో కళ్లకు కడుతూ గతంలోనే ఇస్రో లాండ్ స్లైడ్ అట్లాస్ ఆఫ్ ఇండియా పేరిట డేటాబేస్ తయారు చేసింది. ఉపగ్రహాల ద్వారా అందుతున్న సమాచారమూ ప్రకృతి వైపరీత్యాల గురించి అప్రమత్తం చేస్తూనే ఉంది. వీటన్నింటినీ క్రోడీకరించి విపత్తుల నివారణ, నిర్వహణకు ఆయా రాష్ట్రప్రభుత్వాలతో కలసి విధివిధానాలను రూపొందించి, భవిష్యత్తులో మరింతమంది అమాయకులు బలికాకుండా కాపాడవలసిన బృహత్ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ప్రకృతి వైపరీత్యాలకు మనం పగ్గం వేయలేకపోవచ్చు. కానీ, వాటి ఉధృతి పెరిగేందుకు దోహదపడుతున్న మానవ తప్పిదాలను అరికట్టడం మన చేతుల్లోనే ఉంది. వాతావరణ నిపుణులు, ఇస్రో, ఖగోళ శాస్త్రవేత్తలు, విపత్తు నిర్వహణ విభాగపు అధికారులతో సంప్రదింపులు జరిపి, హిమాలయాలు, దేశంలోని ఇతర పర్వత ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల రక్షణకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి ఓ పథకాన్నిరూపొందించడం అత్యంత ఆవశ్యకం. లేనట్లయితే, ఇలాంటి పెను ఉత్పాతాలకు భవిష్యత్తులో మరిన్ని వందలాదిమంది అమాయకులు బలయ్యే ప్రమాదం ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త!

# సూపర్ సిక్స్ లో ఆడబిడ్డనిది అటకెక్కించారు

కూటమి ప్రభుత్వం వైఖరిని మహిళలు ప్రశ్నించండి

గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి



గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : సూపర్ సిక్స్‌లో భాగంగా ఆడబిడ్డ నిధి పేరుతో 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 చొప్పున ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. 14 నెలలు గడిచినా ఈ హామీని అమలు చేయకుండా అటకెక్కి%శ%చారు.ఈ ఒక్క పథకం ద్వారానే ఏకంగా 2 కోట్ల మంది మహిళలను కూటమి ప్రభుత్వం దారుణంగా నయా వంచన చేసిందని రాష్ట్రం లోని మహిళలందరూ కూటమి ప్రభుత్వంన్నీ ప్రశ్నించండి అని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పిలుపు నిచ్చారు.ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్‌సిక్స్‌లో ఆర్భాటంగా ప్రచారం చేసి ఇప్పుడు ఆ ఊసే ఎత్తకుండా ఉన్నా కూటమి ప్రభుత్వం రాష్ట్ర మహిళలను వంచన చేయటం కదా అని ఆమె అన్నారు.కూటమి నాయకులు గత ఎన్నికలలో ప్రతి ఇంటికి వెళ్ళి మహిళ కనపడితే చాలు నీకు నెలకు రూ,1500 లు అని ప్రచారం చేశారా లేదా అని అడుగుతున్నాను అని అన్నారు.ఎప్పుడూ ఇస్తారో కూడా ఇప్పుడైనా చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను అని ఆమే అన్నారు.మహిళలకు మీరు ఏ సమాదానం చెపుతారో చెప్పాలని ప్రశ్నిస్తున్నాని అన్నారు.అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో కూడా జిల్లాకే పరిమితం చేయటం కుట్రా కాదా,మహిళలు రాష్ట్రం లో ఎక్కడ నుండైనా బస్సులో తిరగవచ్చు అన్నారు.మరి విజయవాడ నుండి తిరుపతి అన్నవరం శ్రీశైలం,కనీసం దేవుళ్ళను దర్శించటానికి ఉచిత బస్ సౌకర్యం లేదు అన్నారు.నిరుద్యోగ భృతి వంటి హామీలు ఏడాది గడిచినా ఇప్పటికీ అమలు చేయలేదు. మూడు గ్యాస్ సిలిండర్ల హామీని ఒక్క సిలిండర్‌కే పరిమితం చేశారు.అమ్మవడి పథకం నేటికి సంపూర్ణంగా అందటం లేదని రోజు బాధితుల ఆవేదన చూస్తున్నాం.దివ్యాంగులు వృద్ధులుకు గతంలో వచ్చే పెన్షన్ చాలామందివి తీసి వేసారు ఇది నిజంకాదా,ఇంకా మ్యానిఫెస్టోలో ప్రకటించిన 143 హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు.ఇది నిజం కదా అన్నారు.అధికారంలోకి వచ్చాం కాబట్టి ప్రజలతో తమకిక పని లేదన్నట్లు దోసుకు తినటం మొదలు పెట్టారు వీటిని ప్రజలతో ప్రశ్నిస్తారని వైఎస్సార్ సి పి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టీ జైలుకు పంపుతున్నారని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళల మీద దాడులు అత్యాచారాలు జరగని రోజు అంటూ లేదు అధికార పార్టీ యం ఎల్ ఏ లు కొందరు వేదింపులు వలన రక్షణలేకుండాపోయింది.హెూంమంత్రి మహిళ అయిన కంట్రోలు చేసే పరిస్థితి కనపడటంలేదు.ఇప్పటి వరకు సంపద సృష్టించలేదు, ఉద్యోగాలుకల్పించలేదు.ప్రజలను మోసపు మాటలు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు.ప్రజలందరూ రాజకీయాలతో సంబంధం లేకుండా కూటమి నాయకులను ప్రశ్నించాలని ఆమే విజ్ఞప్తి చేశారు.

## లింగపాలెం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న



ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్): నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న లింగపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్ రూమ్ తనిఖీ చేయడానికి వెళ్ళగా, తాళాలు లేని పరిస్థితి వెలుగుచూసింది. సబ్ కలెక్టర్ వస్తున్నారని ముందే తెలిసినా, ఎంపీడీవో సెలవు పెట్టడం, అలాగే డిప్యూటీ ఎంపీడీవో, ఏవో సమాధానంగా "రికార్డు రూమ్ తాళాలు లేవు" అని చెప్పడం పై సబ్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక ఐఏఎస్ అధికారి ఆకస్మిక తనిఖీకి వచ్చిన సందర్భంలోనే ఏ రికార్డ్ రూమ్ తాళాలు ఇవ్వలేని పరిస్థితి, సంబంధిత అధికారుల నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తోంది. ఈ సంఘటనపై ఎంపీడీవో, ఏవో, డిప్యూటీ ఎంపీడీవో పై సబ్ కలెక్టర్ ఏ విధమైన అధికార చర్యలు తీసుకుంటారు అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## నూతన బిస్మిల్లా బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి





జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలో నూతన బిస్మిల్లా బిర్యానీ సెంటర్ ను ప్రారంభించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత వ్యాపార ఆత్మవిశ్వాసంతో ముందుకు రావడం ఎంతో ఆనందకరమని, ఇలాంటి చిన్నతరహా వ్యాపారాలు స్థానికులకు ఉపాధి కల్పించడంతో పాటు అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ప్రజల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన ఆహారం అందించే కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభమవడం సానుకూల సంకేతమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన సీనియర్ నాయకులు చిర్రి శ్రీను, కొమ్ము రాజకుమార్, రాధాకృష్ణరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీల నిరసన కార్యక్రమం. బ్లాక్ డే

ఏలూరు జిల్లా ప్రతినిధి - ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా చింతలపూడి ప్రెస్ యాప్ రద్దు చేయాలని, కనీస వేతనం 26000 ఇవ్వాలని, అంగన్వాడివి సంక్షేమ పథకాల అమలు చేయాలని, గ్రాట్యుటీ జీవో మార్పు చేయాలని దేశవ్యాప్తంగా అంగన్వాడి యూనియన్లు ఇచ్చిన పిలుపుమేరకు చింతలపూడి ఫైర్ స్టేషన్ సెంటర్లో అంగన్వాడి యూనియన్ ఆధ్వర్యంలోనల్ల చీరల ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి యూనియన్ కార్మికుల పాల్గొన్నారు. మానవహారంగా ఏర్పడి తమ డిమాండ్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు సరోజిని, జి సరళ దేవి, ఎం. అరుణ, బి పణివర్ధిని నాయకులు కవిత, హేమలత, జగదీశ్వరి, పాపారత్నం ఏఐటియుసి నాయకులు జి అంజమ్మ ,వీరికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డి సత్యనారాయణఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## బోగోలులో పోటా పోటీగా నిరసన ర్యాలీలు

(శుభోదయం న్యూస్) బిట్రగుంట: కావలినియోజకవర్గంలోని బోగోలులోగురువారంటిడిపి, వైసిపిశ్రేణులుపోటాపోటీగా నిరసనర్యాలీలు నిర్వహించాయి.కావలిశాసనసభ్యుడు దగుమాటివెంకటకృష్ణారెడ్డిని హత్యచేసేందుకు అన్నవరంక్వారీ వద్ద రిక్కీనిర్వహించారని, వైసీపీ హత్యారాజకీయాలకుతెర లేపిందని,అందుకుబాధ్యులైన వారినివెంటనేఅరెస్టుచేయాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం మండలకన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావుఆధ్వర్యంలో ఆపార్టీశ్రేణులు బోగోలుకూడలిలో మాజీశాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిదిష్టిబొమ్మను దగ్ధంచేశాయి. కూటమిప్రభుత్వం అధికారంలోనికివచ్చిన తర్వాత రాజ్యాంగనియమాలనుతుంగలో తొక్కి ప్రతిపక్షాలనోరునొక్కేందుకు వైసీపీనాయకులను అక్రమఅరెస్టులుచేసి,వారిపై దాడులకుపాల్పడుతుందని, ప్రభుత్వనిరంకుశ దమనకాండకు నిరసనగాఆపార్టీకన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో క్యాండిల్ శాంతి ర్యాలీనిర్వహించారు.బోగోలులో గతంలోఎన్నడూ లేనివిధంగా జరుగుతున్న ఈవింతపోకడలు ఏవిపరీతపరిస్థితులకు దారితీస్తాయో వేచిచూడాల్సినవసరంవుంది.

## సహకార సొసైటీ చైర్మన్ గా యల్లటూరు సాంబశివారెడ్డి ప్రమాణ స్వీకారం





బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ):బ్రహ్మంగారిమఠం టౌన్‌లోని సహకార సొసైటీ కార్యాలయంలో జరిగిన సోమిరెడ్డిపల్లె ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా యల్లటూరు సాంబశివారెడ్డి గారి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు సహకార సంఘం ద్వారా ఎరువులు, అర్హులైన వారికి రుణాలు అందజేసి, వారి సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించాను. ఈ కార్యక్రమంలో గజమాలతో ఘన సత్కారం చేసిన టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బద్వేల్ రూరల్ సిఐ గా కృష్ణయ్య.



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం రిపోర్టర్ నాగేంద్ర (శుభోదయం న్యూస్ ): కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం రూరల్ సిఐగా కృష్ణయ్య ప్రత్యేక బాధ్యతలు చేపట్టారు.. ఎటువంటి అవాంఛనీయాలు జరగకుండా గంజాయి మట్కా అటువంటివి పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటానని రూరల్ సీఐ కృష్ణయ్య తెలిపారు... వీరిపై ప్రజలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్విమ్స్ ఆదేశాల మేరకు డక్కిలి, బాలాయపల్లిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమం



వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - వీసీ.సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా డక్కిలి మండలం వైద్యాధికారులు డాక్టర్ బిందుప్రియాంక, డాక్టర్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో.తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం డక్కిలి మండల కేంద్రంలోని పిహెచ్ సి, బాలాయపల్లి మండల కేంద్రంలోని పిహెచ్ సిలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ బిందుప్రియాంక, డాక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై చిత్రపటాల ద్వారా అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. అలాగే ఆగస్టు 25న చిట్టేడు చిలకూరులో పింక్ బస్ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఓ విసీల్ కుమార్, బాలాయపల్లి వైద్యాధికారి డాక్టర్ లియోన, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్యభాను, పంచాయతీ కార్యదర్శి లీలావతి, స్థానిక నాయకులు ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, సిహెచ్ఓలు సుకుమారి, ఖలీద్ బాషా, నీరజ, సూపర్వైజర్లు ఆదిలక్ష్మి, అనూరాధ, రాజేశ్వరి, ఎంఎల్ హెచ్ పి రవళి, ఏఎన్ఎంలు శైలజ, ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ షరీఫ్, ఆశా వర్కర్స్ కృష్ణమ్మ , తదితరులు పాల్గొన్నారు.




## పేద ప్రజల పాలిట ముఖ్యమంత్రి సహాయనిది పథకం ఒక వరం

### తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్



ఉయ్యూరు, నియోజకవర్గం (శుభోదయం న్యూస్) ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...



ఈనాటి ఈ కార్పోరేట్ వైద్య వ్యవస్థలో పేద ప్రజలు అనారోగ్యం పాలు అయితే అప్పులు చేసి మరి లక్షల రూపాయలు ఖర్చు పెట్టవలసివస్తుందనీ, అది దృష్టిలో పెట్టుకొని మన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా గా వైద్యం చేయించుకున్న బిల్లులు ఫైల్ రూపంగా ముఖ్యమంత్రి సహాయ నిధికి పెట్టుకుంటే మరల ఆ డబ్బులు తిరిగి ఆ పేషంట్ ఖాతాలో చెక్కు రూపంలో జమ చేయడం జరుగుతుందని, ఈ పథకం పేద ప్రజల పాలిట ఒక వరం లాంటిదని, ఈ పథకాన్ని పేద ప్రజలకు అందించడంలో మమ్మల్ని కూడా భాగస్వామ్యం చేసినందుకు నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సగర సాధికార రాష్ట్ర కన్వీనర్ జంపన వీర శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు బిర్రు ప్రతాపరెడ్డి, కొత్తపు మునిరెడ్డి, చూక్కా ధనుంజయ్ యాదవ్, సర్పంచ్ గోలి వసంత కుమార్, కౌన్సిలర్లు పల్యాల శ్రీనివాస్, తెనాలి పద్మావతి, పరిమి సలోమి సంతోషి, తెదేపా నాయకులు చేదుర్తి పాటి ప్రవీణ్, బూరెల నరేష్, సాంబశివరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నలమల అడవుల్లో నిధుల దొంగలను పట్టుకున్న అటవీ అధికారులు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్,- నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం మండలం నల్లమల ఆటవీప్రాంతంలో గుప్తనిధుల తవ్వకాల కలకలం రేగింది. గంజివారిపల్లి సమీపంలోని నల్లమల ఆటవీప్రాంతంలో కొలువై ఉన్న వీరయ్య స్వామీ విగ్రహం దాపులో గుప్తనిధులు ఉన్నయనే సమాచారంతో గుర్తు తెలియని వ్యక్తులు ఏకంగా జేసిబి తీసుకొని ఆప్రాంతంలోకి చొరపడ్డారు .... రాత్రి మొదలు మరసటి రోజు వరకు గుప్తనిధులకోసం తొవ్వకాలు చేపట్టారు.. అయితే అటవీ ప్రాంతంలోని గిరిజనులు ఇచ్చిన సమాచారంతో అటవీశాఖ అధికారులు గుప్తనిధుల వేటగాళ్లపై దాడులు చేశారు. అకస్మీక దాడులు ఊహించని నిధుల వేటగాళ్ళు కొందరు తప్పించుకున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు , వారితో పాటు ,ఒక జేసిబి,ఒక జీబు ను సీజ్ చేసారు , మరికొంతమంది వారితో తెచ్చుకున్న కారులో పరారయినట్లు అధికారులు చెబుతున్నారు. దాడుల్లో దొరికిన జీపు, జెసిబిని యర్రగొండపాలెం పట్టణంలోని అటవీశాఖ కార్యాలయానికి తరలించారు....పట్టుబడ్డ ఆ ఇద్దరు వ్యక్తుల ద్వారా నల్లమల ఆటవీప్రాంతంలో గుప్తనిధుల తవ్వకాల్లో ఎవరెవరి హస్తం ఉందనే విషయం పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయ శాఖ వారి పొలంబడి కార్యక్రమం




దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :21.08.2025 న దోర్నాల మండలం లోని నల్లగుంట్ల గూడెం లో వ్యవసాయ శాఖ వారు (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ ) పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని కంది పంటలో విత్తనశుద్ధి గురించి రైతులకు ప్రయోగత్మాకంగా చూపించడం జరిగింది. కిలో విత్తనానికి 8-10 గ్రాముల ట్రైకోడర్మా వీరిడి తో విత్తనశుద్ధి చేసినట్లయితే ఎం డు తెగులు రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ పొలం బడి కార్యక్రమం మొత్తం 14 వారాలు కంది పంట పై రైతులకు శిక్షణ మరియు పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయ ద్వారా పంటలు పండించే విధంగా రైతులను తయారు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు మాధురి, రైతులు పాల్గొన్నారు.




## నాటు సారాయి కేసు



ఏలూరు జిల్లా ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్): ది:21-08-2025 తేదీ రోజు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు శ్రీమతి. బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు శ్రీ. కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఈ రోజు చింతలపూడి మండలం పాత ఎర్రంపల్లి గ్రామంలో పాత నాటు సారాయి కేసులో నిందితుడు గా ఉన్న పొదిల చంద్ర శేఖర్ అను వ్యక్తి ను చింతలపూడి తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది! అలాగే ఈ రోజు లింగపాలెం మండలం ముడిచెర్ల గ్రామంలో పాత నాటు సారాయి కేసులలో నిందితుడు గా ఉన్న తాళం మధు బాబు అను వ్యక్తి ను లింగపాలెం తహశీల్దార్ మండల ఎక్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఎదుట 129 బి ఎన్ ఎస్ ఎస్ చట్టం ప్రకారం హాజరు పరచగా, మేజిస్ట్రేట్ వారు బైండ్ ఓవర్ చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడిఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. లు అబ్దుల్ ఖలీల్, జె .జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ సి.ఐ.పి.అశోక్ తెలియజేశారు.

## దౌర్జన్య దారుల నుంచి మా భూమిని కాపాడండి అంటూ ఎమ్మార్వోకి వినతి



తొట్టబేడు, రిపోర్టర్ (శుభోదయం న్యూస్): భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 79 సంవత్సరాలు అయినప్పటికీ ఇంకా కూడా బడుగు బలహీన వర్గాల వారిని అణచివేసే ధోరణి కొనసాగుతుండటం ఎంతో దురదృష్టకరం. వివరాల్లోకి వెళితే తొట్టంబేడు మండలం చేమూరు పంచాయతీ హరిజనవాడలో నివాసం ఉంటున్న మాదమాల వెంకటలక్ష్మికి 2013లో అధికారంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూ పంపిణీ విధానంలో చేమూరు రెవెన్యూ లెక్క దాఖలు సర్వేనెంబర్ 308-డి లో ఒక ఎకరా 68 సెంట్లు విస్తీర్ణంతో ప్రభుత్వం భూమిని పంపిణీ చేసింది. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమి మెట్ట భూమి కావడంతో ఉద్దులో, ఉలవలు పండించుకుంటూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే కొంతకాలంగా తమిళనాడు రాష్ట్రానికి చెందిన రవి రాజు అనే వ్యక్తి జెసిబి సహాయంతో మా భూమిలో ఉన్న చెట్లను తొలగిస్తూ దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నించేస్తున్నాడంటూ సిపిఎం పార్టీ నాయకులు అంగేరి పుల్లయ్య, పెనగడం గురవయ్య ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ పి. భారతికి వినతి పత్రం అందజేశారు. ఎలాగైనా అక్రమ దారుల నుంచి మా భూమిని కాపాడాలని ఆమె ఎమ్మార్వోను కోరారు. ఈ విషయం మీద స్పందించిన ఎమ్మార్వో మాట్లాడుతూ మీ భూమి లోకి ఎవరైనా అక్రమంగా చొరబడితే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కి వినతి



జీలుగుమిల్లి (శుభోదయం న్యూస్ ): అంగన్వాడీల జీతాలు పెంచాలని, ఎస్సార్ఎఫ్ యాప్ ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లంతా కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉదయ్ నాయక్ కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మినీ సెంటర్ ని మెయిన్ సెంటర్ గా చేయాలని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయాలని గ్రేడ్యూటీ జీవోలో మార్పు చేయాలని, 5జి ఫోన్లు ఇవ్వాలని కోరారు. 2014 నుంచి కేంద్ర ప్రభుత్వం జీతాలు పెంచలేదని, 2019 నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు పెంచలేదు పని భారాలు పెరుగుతున్నాయన్నారు. 42 రోజులు సమ్మె సందర్భంగా జీతాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని, ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం అయినా కానీ జీతాలు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ కొండలరావు, అంగన్వాడీ లు నాగమణి, తెల్లం ఎస్తేరు, సరళ, పొట్ట స్వర్ణ, వెంకాయమ్మ, జ్యోతి, అరుణ, గంగాదేవి, కుందేటి గంగరత్నం, భవాని తదితరులు అంగన్వాడీలు పాల్గొన్నారు.



## పోలవరం నియోజకవర్గ సమన్వయ ఎన్డీఏ కమిటీ నియామకం



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో ప్రజా సమస్యలు పరిష్కారం, అభివృద్ధి పనులు వేగవంతం చేయడం, కూటమి పాలనను సమర్ధవంతంగా కొనసాగించడం కోసం నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ) సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ –"పోలవరం నియోజకవర్గంలో జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు సమిష్టిగా పని చేస్తూ, అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించుకున్నాం. ప్రజల సమస్యలపై ఏవైనా సూచనలు వస్తే ఈ కమిటీ ద్వారా సమన్వయం జరిగి వెంటనే పరిష్కారం కలిగేలా చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. పోలవరం నియోజకవర్గం ఎన్డీఏ సమన్వయ కమిటీ: గౌరవాధ్యక్షులు : ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ కన్వీనర్ : పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సహాయ కన్వీనర్ : శ్రీ బొరగం శ్రీనివాస్ కమిటీ సభ్యులు: . జనసేన పార్టీ – గడ్డమనగు రవికుమార్ . జనసేన పార్టీ –కరాటం ఉమామహేశ్వరరావు తెలుగుదేశం పార్టీ –శీలం వెంకటేశ్వరరావు . తెలుగుదేశం పార్టీ – మొగపర్తి సోంబాబు భారతీయ జనతా పార్టీ – కొండేపాటి రామ కృష్ణ ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించేలా ప్రభుత్వ, స్థానిక అధికారులతో చర్చలు జరపడం. నియోజకవర్గంలో రహదారులు, విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగావకాశాలు వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడం. కూటమి పార్టీలు బలపడి, ప్రజలతో మరింత దగ్గరయ్యేలా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లడం. పాలనలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా పరస్పర చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించడం. ఈ సమన్వయ కమిటీ ద్వారా నియోజకవర్గంలో ఏ పార్టీకి చెందిన వారైనా అందరి అభిప్రాయాలను గౌరవిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తాం. ప్రజలందరికీ లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటాం. "పోలవరం నియోజకవర్గ అభివృద్ధి –ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం" అని కమిటీ సభ్యులు పునరుద్ఘాటించారు.

## పొట్టిపాడు పిఏసిఎస్ కమిటీ ప్రమాణస్వీకారం








గన్నవరం, నియోజకవర్గ ఇన్చార్జ్ - సురేష్ (శుభోదయం న్యూస్) : గుంటూరు మండలం పొట్టిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షునిగా అట్లూరి జోషి మధు (నాని ) గురువారం బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ పర్సనల్గా నిమ్మకూరు మాణిక్యాలరావు చొప్పర శ్రీరామ తులసి కూడా బాధ్యతలు తీసుకున్నారు. సీఈఓ షేక్ ఖాలీషా ప్రమాణ స్వీకారం చేయించగా నియామక పత్రాలను టిడిపి నేత కాసన్నేని రాజా మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు ఈసరి రవికుమార్ పార్టీ సీనియర్ నాయకులు అందజేశారు. నూతన చైర్మన్ నాని మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

## పట్టపగలే కబ్జా నిద్రావస్థలో రెవెన్యూ అధికారులు



తొట్టంబేడు,రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్) : మండలంలోని తొట్టంబేడు పంచాయితీ ఈదులగుంట చెరువును పట్టపగలే కొందరు ఆక్రమణదారులు ట్రాక్టర్ల సాయంతో మట్టిని నింపి కబ్జాలకు పాల్పడుతున్నారు. శ్రీకాళహస్తి పట్టణానికీ కూతవేటు దూరంలో ఉన్న ఈ రెవెన్యూ భూభాగం అయితే ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు తెలియపరచగా నిమ్మకునీరుఎత్తినట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ ఒక్క ఫ్లాట్ ను అధికారులు వదిలేస్తే రోడ్డుకు సమీపంలో ఉన్న గ్రామస్తులు చెరువును ఆక్రమించడం కోసం దాదాపు పదుల సంఖ్యలో ఫ్లాట్లు ఆక్రమించడానికి చుట్టుపక్కల నివసిస్తున్న వంటి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.ఇకనైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు చొరవ తీసుకొని కబ్జాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకావాలని పలువురు కోరుతున్నారు.

# కుల వృత్తులకు ఉచిత విద్యుత్ వెలుగులు

### –డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

శ్రీకాళహస్తి, రిపోర్టర్ బాబు (శుభోదయం న్యూస్): కుల వృత్తులను ప్రోత్సహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలోచిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదని, కుల వృత్తులను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో సంప్రదాయ కుల వృత్తులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ వెలుగులు నింపుతోందని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. గత ఎన్నికల ప్రచారంలో ప్రకటించిన విధంగానే నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల విద్యుత్‌ను, అలాగే నేతన్నలకు చెందిన చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించే విధంగా ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. పైన పేర్కొన్న ఉచిత విద్యుత్ రాయితీ సౌకర్యాలను అర్హులైన వారందరూ పొందేలా చూడమని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచించిన మేరకు గురువారం తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు



శ్రీకాళహస్తి పట్టణంలోని విద్యుత్ శాఖ అధికారులను కలిసి ఉచిత విద్యుత్ పథకం యొక్క వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఏఒ నాగేశ్వరరావు మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు నిర్వహించుకునే సెలూన్లకు 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా వాడుకోవచ్చు అని, అందుకు గాను సదరు సెలూన్ నిర్వాహకుడు సమర్పించవలసిన పత్రాల వివరాలను తెలియజేశారు. అలాగే, నేత కార్మికులు నిర్వహించే చేతి మగ్గాలకు మరియు మర మగ్గాలకు అందించే ఉచిత విద్యుత్ పథకం వర్తింపజేయడానికి ఏయే పత్రాలు అవసరమౌతాయి అనే విషయాన్ని నాగేశ్వరరావు సవివరంగా తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని నాయీ బ్రాహ్మణ సోదరులు నిర్వహించుకునే అన్ని సెలూన్లకు, నేత కార్మికులకు చెందిన మగ్గాలకు ఉచిత విద్యుత్ పథకం వంద శాతం అమలయ్యేలా చూడాలన్న సుధీర్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి,తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,బిజెపి ఓబీసీ మోర్చా నాయకుడు నాగశేషు,బిసి విభాగం నాయకులు గంగనపల్లి రమేష్,డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపు ప్రకాష్ రెడ్డి

- మీరు కమీషన్ల కోసం బెదిరించారు
- మేము నిర్మాణం చేసి చూపించాం
- గొరిదిండ్ల విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రూ.3.50 కోట్లతో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం
- 4గ్రామాల ప్రజలకు, రైతులకు తీరనున్న విద్యుత్ కష్టాలు



ఆత్మకూరు, ఆగస్ట్, 21, : సొంత గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించుకోలేని అసమర్థుడు తోపు ప్రకాష్ రెడ్డి అని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో 33/11కేవి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, విద్యుత్ శాఖ అధికారులు, నాలుగు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఒక పండుగ వాతావరణంలో ప్రారంభించారు. సబ్ స్టేషన్ లో శిలాఫలాకాన్ని ఆవిష్కరించి అధికారులతో కలసి ట్రాన్స్ ఫార్మర్స్ పరిశీలించారు. స్విచ్ ఆన్ చేసి విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. సబ్ స్టేషన్ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలోనే ఇక్కడ సబ్ స్టేషన్ మంజూరైతే.. తోపు సోదరుల దౌర్జన్యాలు, ముడుపులు, అరాచకాలతో నిర్మాణం జరగకుండా ఆపారన్నారు. గడవులోగా నిర్మాణం చేపట్టకపోవడం వలన సబ్ స్టేషన్ రద్దు చేయాలని నిర్ణయించారన్నారు. కానీ ఒక్కసారి రద్దైతే మళ్లీ మంజూరు చేయించడానికి సమయం పడుతుందని.. ప్రకాష్ రెడ్డి స్వగ్రామం తోపుదుర్తి, గొరిదిండ్లలో సబ్ స్టేషన్ల నిర్మాణం కొనసాగించేలా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను కోరామన్నారు. ఆయన అడిగిన వెంటనే గొరిదిండ్ల తోపుదుర్తితో పాటు ముత్తవకుంట్ల, రాప్తాడులో సబ్ స్టేషన్లు మంజూరు చేశారన్నారు. వీటి నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని.. త్వరలోనే వాటిని ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో ఇంకనూ ప్రసన్నయపల్లి, ఆలమూరు, మన్నీల, సోమలదొడ్డి, దాదులూరు, మద్దలచెరువు న్యామద్దల, ప్యాధిండి గ్రామాలలో కొత్త సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు కొబ్బరి కాయలు కొట్టడం, నాపై విమర్శలు చేయడం తప్ప ప్రకాష్ రెడ్డి చేసిందేమి లేదన్నారు. ఈ రోజు నా గ్రామంతో పాటు నీ గ్రామంలో కూడా సబ్ స్టేషన్ నిర్మించామన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకునే ఈ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. ప్రస్తుతం గొరిదిండ్ల సబ్ స్టేషన్ నిర్మాణం వలన వేల కుటుంబాలకి మేలు చేకూరుతుందన్నారు. గొరిదిండ్ల, డి.కె. తాండా, ముట్టాల, పాపంపల్లి మొదలైన గ్రామాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. కొండపల్లి గ్రామానికి కూడా విద్యుత్ సరఫరా మెరుగ్గా ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఒ?క్క ఆత్మకూరు మండలంలోనే 4వందలకు పైగా ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్టు చెప్పారు. వ్యవసాయానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా, పార్టీలు చూడకుండా అడిగిన ప్రతి ఒ?క్కరికీ ట్రాన్స్ ఫార్మర్లు అందజేస్తున్నట్టు తెలిపారు. అయితే రైతులు, గృహ వినియోగదారులు పీఎం సూర్యఘర్ పథకం కింది సోలార్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇందు కోసం సబ్సిడీ కూడా అందజేస్తున్నట్టు చెప్పారు. దీనిని వినియోగించుకుంటే అసలు విద్యుత్ సమస్యే ఉండదన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల వారికి మేలు చేసే విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అందుకే తాము ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తోందని ఎమ్మెల్యే సునీత అన్నారు.




# మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణ పై సత్వర చర్యలు

### - జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప




అనంతపురము, ఆగస్ట్ 21, : ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న మాజీ సైనికులు, వీర నారీల పెన్షన్, కుటుంబ సభ్యుల పేర్ల సవరణ పార్ట్ 2 ఆర్డర్ అంశాలపై సంబంధిత రెజిమెంట్ ఆర్మీ రికార్డు ఆఫీసుల ద్వారా వేగవంతమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప తెలిపారు. ఈ మేరకు మద్రాస్ రెజిమెంట్ లో పని చేసి రిటైర్ అయిన మాజీ సైనికులు, యుద్ధవీరుల వీర నారీల సమస్యల పరిష్కారం కోసం మద్రాస్ రెజిమెంట్ (వెల్లింగ్టన్) ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులు గురువారం నాడు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో నిర్వహించిన అవుట్రీచ్ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వీర నారీల సమస్యలపై తాము జిల్లా సైనిక్ బోర్డు నుంచి ఆర్మీ రికార్డ్ ఆఫీసులకు పంపుతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఇంకా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆర్మీ అధికారులను కోరారు. ఈ అంశంపై మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు ఆర్మీ అధికారులు మంచి చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరిస్తున్నారని, గత సంవత్సరం మాదిరి ఈ సంవత్సరం కూడా జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో అవగాహన మరియు పరిష్కార సమావేశం నిర్వహించడం పట్ల జిల్లా సైనిక సంక్షేమ అధికారి అభినందించారు. నార్పల కు చెందిన గాండ్ల లీలావతి భర్త వరికుంట్ల వెంకట సుబ్బయ్య గత డిసెంబర్ లో జమ్ము కాశ్మీర్ లోని మన దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరులయ్యారని, సదరు అమర జవాన్ కు సంబంధించి మద్రాస్ రెజిమెంట్ మరియు ఆర్. ఆర్. రెజిమెంట్ల నుండి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డ్ లు ఇంకా జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపలేదని, ఈ అంశంపై ఇదివరకే మూడు లేఖలు వ్రాశామని, త్వరగా పంపాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప మరియు వీర జవాన్ వరికుంట్ల వెంకట సుబ్బయ్య భార్య వీర నారి గాండ్ల లీలావతి మద్రాస్ రెజిమెంట్ ఆర్మీ రికార్డ్ ఆఫీసు అధికారులకు విజ్ఞప్తి చేయగా, సదరు అమర జవాన్ రికార్డులను ఆర్మీ హెడ్ క్వార్టర్స్ కు పంపామని త్వరలో వస్తాయని మద్రాస్ రెజిమెంట్ రికార్డు అఫీసు నుండి వచ్చిన సుబేదార్ దొడ్ల రమేష్ , హవల్దార్ క్లర్క్ అనీష్ లు వివరించారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ లో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన గోరంట్ల కల్లి తండా అగ్నివీర్ మూడ్ మురళి నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున యాభై లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలాన్ని మురళి నాయక్ తల్లితండ్రులకు ఇటీవల బిసి సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సవితమ్మ అందజేశారని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిధులు దాదాపు 14 లక్షలతో మురళి నాయక్ సమాధిని నిర్మించారని, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంజూరు చేసిన రూ. 16 లక్షలతో మురళి నాయక్ సమాధి వరకు సిసి రోడ్డును కూడా నిర్మించారని తిమ్మప్ప తెలిపారు.

అలాగే, మాజీ సైనికుల భూముల సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ లు చాలా సానుకూలంగా స్పందించి ఎప్పటికపుడు సమస్యలను పరిష్కరిస్తున్నారని, పెన్షన్ సమస్యల పరిష్కారం కోసం జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో స్పర్ష్ ఉచిత కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేశామని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప కోరారు. అదేవిధంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారు మాజీ సైనికులు, వీర నారీల కోసం ఇటీవల నూతనంగా ప్రారంభించిన వీర నారీ పరివార్ సహాయతా యోజన పథకం కింద స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు అనంతపురము జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి అనంతపురము జిల్లా మాజీ సైనికులు, వీర్ నారీలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు లీగల్ సర్వీసెస్ క్లినిక్ ను జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఆగస్టు 15 న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి శ్రీ ఈ. భీమరావు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ మరియు సివిల్ జడ్జి శ్రీ ఎన్. రాజశేఖర్ లు ప్రారంభించారని, ప్రతి వర్కింగ్ శనివారం ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో లీగల్ సర్వీసెస్ క్లినిక్ ద్వారా ఉచిత న్యాయ సేవలను అడ్వకేట్ శశికళ, పేరా లీగల్ శంకర్ ద్వారా అందిస్తున్నారని, సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప కోరారు. అనంతరం, జిల్లా సైనిక సంక్షేమ అధికారి తిమ్మప్ప, సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ నాథ్ లాల్, మద్రాస్ రెజిమెంట్ రికార్డ్ ఆఫీసు నుండి వచ్చిన ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్ల రమేష్, హవల్దార్ క్లర్క్ అనీష్, హవల్దార్ ప్రతాప్ రెడ్డి లు మద్రాస్ రెజిమెంట్ కు సంబంధించి వచ్చిన 13 మంది మాజీ సైనికులు, 7 మంది వీర నారీలకు సంబంధించిన అర్జీలను తీసుకుని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను పరిష్కరించడం పట్ల మాజీ సైనికులు, వీర నారీలు హర్షం వ్యక్తంచేశారు.